మాదిగ మహిళ ప్రధాని అయిన రోజు
ప్రజల అసమానతలు తొలిగిపోతాయి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కంచె అయిలయ్య

నిచ్చెన మెట్ల కుల వ్యవస్థతో నిర్మితమైన ఈ దేశంలో మాదిగ మహిళ దేశ ప్రధాని అయిన రోజు కుల ఆసమానతలు తొలగి పోయి సకల సమస్యలు పరిష్కారమవుతాయని ప్రొఫెసర్ కంచె అయిలయ్య స్పష్టం చేశారు. 16

మనం

నల్లగొండ

సూర్యాపేట

యాదాద్రి భువనగిరి

ఆదివారం | 7 | జనవరి | 2018 | పేజీలు : 16

రైతుల ఆత్మగౌరవాన్ని పెంచుతాం



రైతుల అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు

- అన్నదాతల అభివృద్ధికి అన్ని రకాల కృషి
- సాగుకు పెట్టుబడి అందించే ఏకైక రాష్ట్రం తెలంగాణ
- వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి



నల్లగొండ/మనం ప్రతినిధి :

రైతు ఆత్మగౌరవాన్ని పెంచి రైతుకు తాగు నీరు, 24 గంటల విద్యుత్ సౌకర్యం కల్పించి, రైతును బాగు చేయాలనే ఉద్దేశ్యముతో తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో రైతులకు 4వేల రూపాయలు పెట్టుబడి రాయితీని అందించేందుకు రైతుల యొక్క అభిప్రాయాలను తెలుసుకునే కార్యక్రమానికి ఆయన విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు 4వేల రూపాయలు పెట్టుబడి రాయితీ కింద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని నిర్ణయించిందని, ఈ రాయితీలను రైతులకు ఏ విధంగా అందజేసినట్లయితే రైతులకు లాభసాటిగా ఉంటుందో తెలుసుకునేందుకు వచ్చానని ఆయన అన్నారు. దేశంలో రైతులకు 4వేల రూపాయలు పెట్టుబడి రాయితీ అందించే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని, రాష్ట్రంలో 71,75,096 ఖాతాలు ఉన్నాయని, 1,42,12,826 ఎకరాల సాగు భూమి ఉందని, వీటికి ఎకరాకు పంటకు 4వేల చొప్పున పెట్టుబడి రాయితీ కల్పిస్తే 5,700 కోట్ల రూపాయలు మిగతా 2లో...

గుట్కా దందా ఆగదా!



2లో

- మత్తుకు యువత చిత్తు
- గుట్టుగా గుట్కా దందా.. లక్షల్లో లావాదేవీలు
- గ్రామాలతోపాటు సందుగొందుల్లో వ్యాపారం
- తనిఖీలు చేయని అధికారులు

పెరిగిన ధరలతో నిలిచిన నిర్మాణాలు





- ఇటుక, సిమెంట్ ధరలు పైపైకి
- రెండు నెలల్లోనే 20 శాతానికి పెరిగిన వ్యయం

నల్లగొండ/మనం ప్రతినిధి

నోట్ల రద్దు, జీఎస్టీ తీసుకొచ్చి ప్రజల తల రాతలను మారుస్తామని గొప్పలు చెప్పిన పాలకుల మాటలు నీటి మూటలుగా మిగిలిపోతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాలకు ఏడాది పూర్తయిన ఇప్పటికి పట్టాలెక్కలేదు. నిర్మాణ రంగానికి అవసరమైన వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. ఇటికల ధరలు, సిమెంట్ ధరలు విపరీతంగా పెరగడంతో నిర్మాణదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు ఇసుక ధర కూడ రెండింతల ధర పెరిగి పోవడంతో గృహ నిర్మాణ దారులు ఇబ్బందులు పడుతున్నారు.

2లో



సభలో మాట్లాడుతున్న మంత్రి జగదీష్ రెడ్డి

తెలంగాణ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

చండూరు,జనవరి 06, మనంన్యూస్‌: తెలంగాణ సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిదిలోని గట్టుప్పలలో మంజూరి అయిన పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్‌లతో కలిసి శంఖుస్థాప చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి నినాదంతోనే నాడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం జరిగిందని, ఉద్యమ నాయకులే నేడు అ. దికార భాద్యతలో ఉన్నారు కాబడి ప్రజల అభివృద్దే ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్నట్లు ఆయన వివరించారు. అందులో భాగంగానే గట్టుప్పలకు 85.18 లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంకు, 32.60 లక్షలతో అంతర్గత పైపులైను, చేనేత మరియు జౌళి శాఖచే మంజూరి చేయబడిన 30 లక్షలతో చేనేత కార్మికులకు వర్క్ షెడ్ మరియు టై అండ్ డై భవనం, 28 లక్షలతో కామన్ ఫెసిలిటి భవం మొత్తం కోటి 75 లక్షలతో పలు అభివృద్ధి పనులు మంజూరి అయ్యాయని తెలిపారు. ఏదిఏమైనా తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని పార్టీలకతీతంగా అందరు అంగీకరించక తప్పదన్నారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసిన ప్రజల అభ్యున్నతే తమ ప్రధాన లక్ష్యమని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని సరియైన సమయంలో విమర్శకులకు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఆర్డీఓ ఇ. వెంకటాచారి, చేనేత జౌళి శాఖ ఏడి సంజీవరావు, యంపిపి తోకల వెంకన్న, జడ్పిటిసిలు అన్నెపర్తి సంతోషేఖర్, బొల్ల శివకుమార్, తహశీల్దారు వెంకట్ రెడ్డి, యంపిడిఓ శైలజ, వైస్‌యంపిపి అవ్వారు శ్రీను, యంపిటిసి బండారు చంద్రయ్య, సర్పంచ్ నామని జగన్నాధం, మార్కెట్ చైర్మన్ జగ్గానాయక్, గుర్రం వెంకట్ రెడ్డి, రైతుసమన్వయ సమితి మండల కన్వీనర్ బొమ్మరబోయిన వెంకన్న, నామని గోపాల్, కార్నటి వెంకటేశం, పెద్దగోని వెంకన్న, కొల్లం సురేందర్ రెడ్డి, కోడి వెంకన్న, చిలువేరు అంజనేయులు, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల పర్యవేక్షణ లోపం

తుట్టెకట్టిన రేషన్ బియ్యం సరఫరా



పెద్ద అడిశర్లపల్లి, జనవరి 6 మనం న్యూస్ : అధికారుల పర్యవేక్షణ లోపంతో మండలంలోని పలు గ్రామాలకు రేషన్ బియ్యం తుట్టెకట్టిన బియ్యం సరఫరా అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని బాలాజీ నగర్ గ్రామంలో రేషన్ సరఫరాకై 106 క్వింటాళ్ల బియ్యం సరఫరా కాగా బియ్యంలో ఎక్కువ మోతాదులో సన్న పురుగులు కలిగి తుట్టెకట్టిన బియ్యం సరఫరా సందర్భం శనివారం వెలుగు చూసింది. తుట్టెగట్టిన బియ్యం సరఫరా అవుతున్న విషయం పలుమార్లు అధికారులకు పలు గ్రామాల ప్రజలు పేర్కొన్నప్పటికి పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపించారు. గత కొంత కాలం నుండి సరఫరా అవుతున్న తుట్టెకట్టిన బియ్యం పై ప్రజా ప్రతినిధులు అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికి ఫలితం లేదని తెలుస్తోంది. బాలాజీనగర్ గ్రామంలో తుట్టెకట్టిన బియ్యాన్ని సరఫరా అవుతున్నాయని గ్రామస్తులు వ్యతిరేకించి విధిలేని పరిస్థితిలో టోకెన్ బియ్యం తీసుకున్నట్లు గ్రామస్తులు ఆవేదనతో విలేకరులకు తెలిపారు. ఇకనైన సంబంధిత అధికారులకు తెలియజేసి మండలంలోని రేషన్ బియ్యం సరఫరాను నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేసేటట్లుగా తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పెరిగిన ధరలతో నిలిచిన నిర్మాణాలు

నల్లగొండ/మనం ప్రతినిధి : నల్లగొండ ఉమ్మడి జిల్లాలో ముఖ్యంగా భవన నిర్మాణ రంగం పై పాలకుల విధి విధానాల ప్రభావం తీవ్రంగా పడింది. జీఎస్టీ, పెద్దనోట్ల రద్దువల్ల ఈ వ్యవస్థపై కోలుకోలేని దెబ్బ తగిలిందని పలువురు వాపోతున్నారు. ఇటుక, సిమెంట్, ఐరన్ ధరలు రోజు రోజు పెరుగుతూనే ఉన్నాయి. పెరుగుతున్న ధరలకు తోడుగా మార్కెట్‌లో ఇప్పటికి నగదు చలామణి అంతంతగా ఉండటంతో నిర్మాణ దారులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా నిర్మాణ రంగంలో పనిచేసే రియల్ ఎస్టేట్ వ్యాపారులు జీఎస్టీ నోట్ల రద్దువల్ల పనులు మధ్యలోనే ఆపేస్తున్నారు. జీఎస్టీ ప్రభావం పడటంతో మునుపెన్నడు లేని విధంగా ముడి సరుకుతో పాటు చిన్నచిన్న వస్తువుల ధరలు భారిగా పెరిగాయి. ఇటుకల తయారి, ఇసుక, కంకర, స్టీలు, చివరికి కూలీల కొరత ఏర్పడుతోంది. ఇసుక విషయంలో పాలక వర్గాలు ఒక విధానమంటూ పాటించడం లేదు. క్యూబిక్ మీటర్‌కు కొంత రేటు ఖరారు చేసి టెండల్ ద్వారా ఇసుక తీసుకువెళ్లవచ్చని ముందు చెప్పి తర్వాత లేదంటూ చేతులు ఎత్తేశారు. దీంతో ఉమ్మడి జిల్లాలో ఇసుక రవాణ ఆగిపోవడంతో నిర్మాణ రంగాలు కుదేలయ్యాయి. ఇసుకే కాకుండా ఇటుక సమస్య కూడ జిల్లాలో తీవ్రంగా ఉంది. ఈ ఏడాది 20 శాతం ధరలు పెరిగాయి. ప్రభుత్వం చేపడుతున్న డబల్ బెడ్‌రూం నిర్మాణాలకు సైతం ఇటుక దొరకడం లేదు. గత ఖరీఫ్ చివరిలో ఆకాల వర్షాలు కురవడంతో ఇటుక పెల్లల నిర్మాణానికి వాతావరణం అనుకూలించలేదు. దీంతో ఇటుక తయారి కాకపోవడం వల్ల ఇటుకకు ధరలు విపరీతంగా పెంచారు. ఇటుక తయారికి ఈ ప్రాంతంలోని కూలీలు సముకత వ్యక్తం చేయడం లేదు. దీంతో ఇతర రాష్ట్రాల నుండి కూలీలను తీసుకవస్తున్నారు. ముడి సరుకులైన బంక మట్టి, పొట్టు, కల్ప, బొగ్గు, మిశ్రమ బూడిద ధరలు విపరీతంగా పెరిగాయి. గత ఏడాది రూ.4.50 పైసలకు ఒక ఇటుక లభించేది. ఈ ఏడాది సుమారు 8 రూపాయలకు అమ్ముతున్నారు. ఇసుక ఒక ట్రాక్టర్ గతంలో రూ.2000 ఉండగా ప్రస్తుతం మూడు నుండి నాలుగు వేల రూపాయలకు చేరింది. ఇక సిమెంట్ బస్తా రూ.280 నుంచి 350 రూపాయలకు పెరిగింది. అన్నింటికి మించి ఇనుము ధర క్వింటాళ్లకు రూ.5000 చేరుకోవడంతో ఉమ్మడి జిల్లాలో నిర్మాణ రంగం పూర్తిగా ఆర్థిక సంక్షోభంలో పడిపోయింది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు సైతం పెరిగిన ధరలతో కుదేలయ్యాయి. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న డబల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం ముందుకు సాగడం లేదని పలువురు వాపోతున్నారు. దీనికి తోడు ఒక్కో ఇంటికి రూ. ఐదున్నర లక్షలు ఖర్చు పెట్టి ఇల్లు నిర్మించి పేదలకు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొంది కాని పెరిగిన ధరలు, జీఎస్టీ నోట్ల రద్దు ప్రభావంతో వాటిని నిర్మించడానికి ఏ కాంట్రాక్టర్ ముందుకు రావడం లేదు. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో డబల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు నత్తనడకన కొనసాగుతున్నాయి. అదేవిధంగా జిల్లాలో ప్రజలు నిర్మించికుంటున్న ఇండ్లకు అవసరమైన వస్తువుల ధరలు 20 శాతానికి పెరిగాయి. ప్రజా అవసరాలకు ఉపయోగపడే ఇలాంటి రంగం పై జీఎస్టీ లేకుండా, స్టీలు, సిమెంట్ ధరలు తగ్గించి నిర్మాణాలు జరిగే విధంగా ఉన్నతాధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రైతుల ఆత్మగౌరవం పెంచుతాం

మొదటిపేజీ తరువాయి...



ఒక పంటకు అందించవలసి వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం మహోత్తరమైనదని, రైతు సంక్షేమ, రైతు ఆత్మగౌరవం గురించి కృషిచేసే ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులు నిర్మించి కోటి ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని ఆయన తెలిపారు. పండిన పంటలు మద్దతు ధర కంటే తక్కువగా ఉన్నట్లయితే ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆయన అన్నారు. ప్రతీ రైతు పెట్టుబడి తగ్గించి దిగుబడి పెంచాలని, ఆధాయం పెంచి ఖర్చు తగ్గించుకోవాలని ఆయన సూచించారు. రైతులు కాంప్లేక్స్ ఎరువులనే కాకుండా కేంద్రీయ ఎరువులను వాడడం వలన మంచి దిగుబడులు వస్తాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రతీ 5వేల ఎకరాలకు ఒక ఏఈఓ చొప్పున 2,635 మంది ఏఈఓ లను నియమించడం జరిగిందని, ప్రతీ 5వేల ఎకరాకు ఒక రైతు వేదికలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ వేదికల వద్దనే రైతులు తమ సమస్యల గురించి చర్చించుకోవాలని, వేదికల వద్దే ఏఈఓలు రైతులకు అన్ని సేవలు అందిస్తారని ఆయన తెలిపారు. రైతులకు అన్ని విధాల సహాయ సహాకారాలు అందించి ఎకరాకు 50వేల రూపాయలు ఆధాయం వచ్చే విధంగా పంట మార్పిడి, నాట్లు వేసే సమయాన్ని మార్చాలని ఆయన తెలిపారు. తెలంగాణ రైతు దేశానికి ఆదర్శం కావాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర విద్యుత్ శాఖ, ఎస్సీ అభివృద్ధి సంక్షేమ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని పండగ చేయడం, రైతే రాజు, రైతే ఈ దేశానికి వెన్నుముఖ అని చెప్పుకునే విధంగా కాకుండా, ఆచరణలో చూపిస్తామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన 6నెల్లోని విద్యుత్ సమస్యను పరిష్కరించడం జరిగిందని, ఈ సంవత్సరం జనవరి 1వ తేదీ నుండి 24 గంటలు విద్యుత్ అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మిషన్ భగీరథ పథకాన్ని ఇతర దేశాలు వారు చర్చించుకుంటున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల ఇతర రాష్ట్రాలు మన రాష్ట్రం వెపుకు చూస్తున్నాయని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్



డాక్టర్ గౌరవ్ ఉప్పల్ మాట్లాడుతూ రైతులకు 4వేలు రూపాయలు పెట్టుబడి రాయితీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, దీనిని సద్వినియోగం చేసుకొని రైతులు అభివృద్ధి చేందాలని ఆయన అన్నారు. పెద్ద కాపర్తి గ్రామంలో 5వేల ఎకరాల సాగు భూమి ఉందని 1,874 మంది రైతులు ఉన్నారని ఆయన తెలిపారు. ఈ గ్రామంలో రెవిన్యూ రికార్డు ప్రక్షాలన పూర్తి అయిందని ఆయన వివరించారు. పలువురు రైతులు ఈ సమావేశంలో మాట్లాడూతూ ఎకరాకు 4వేల రూపాయల రాయితీని పోస్టాఫీసుల ద్వారా రైతులకు అందించాలని కోరారు. ఈ సమావేశంలో నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, మునుగోడు శాసన సభ్యులు కే.ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ కమీషనర్ జగన్‌మోహన్‌రావు, ఆర్టికల్చర్ కమీషనర్ వెంకటరామిరెడ్డి, జిల్లా వ్యవసాయ శాక అధికారి నర్సింహారావు, ఉద్యానవన శాఖ డీడీ సంగీత లక్ష్మీ, నల్లగొండ ఆర్‌డీఓ వెంకటాచారి, ఎంపీపీ, జెడ్‌పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, పలువురు రైతులు పాల్గొన్నారు.

గుట్కా దందా ఆగదా!

తిరుమలగిరి, జనవరి 06, మనం న్యూస్ : పేరుకే నిషేధం.. అంతా బహిరంగం.. గుట్కా నిషేధం ఎక్కడా అమలులో లేనట్టుగా ఉంది... ఏ మూలనున్నా, ఎక్కడ కూర్చున్నా.. ఆటోలో.. బస్సుల్లో.. ఎక్కడ చూసినా గు ట్కాలు కనిపిస్తూనే ఉన్నాయి. మండల కేంద్రం మరి యు పరిసర గ్రామాల్లో గుట్కా దందా యథేచ్ఛగా సా గుతున్నా అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కోకొల్లలుగా వినిపిస్తున్నాయి. గుట్కా దందా పై తరచూ దాడులు జరుగుతుంటాయి. అరెస్టులు చేస్తుంటారు. అయితే ఈ దందాను నివారించడంలో అధికారులు విఫలమవుతున్నారనే విమర్శలున్నాయి. గుట్కాలతో మనిషి ఆరోగ్యం పాడవడంతో పాటుగా జేబులకు చిల్లులు పడుతున్నాయి. అయినప్పటికి గుట్కా అలవాటు వ్యసనంగా చేసుకున్నవారు అవి తినడం మానడం లేదు. వ్యాపారులు దందా ఆపడం లేదు. ఇంత జరుగుతున్నా.. నిఘ పెట్టినప్పటికీ ఎక్కడబడితే అక్కడ బెల్ట్ షాపుల్లో మద్యం దొరికినట్లుగానే ఈ గుట్కాలు కుప్పలుకుప్పలుగా లభిస్తున్నాయి.

పొగాకు, గుట్కాలు నిషేధ పదార్థాలు

2013 లో గుట్కా పొగాకు ఆధారిత పదార్థాలను ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్రప్రభుత్వం నిషేధం విధించింది. పోలీసులు దాడులు నిత్యం కొనసాగుతున్నా.. రహస్య ప్రాంతాల్లో నిల్వచేస్తూ రవాణా సాగిస్తూ నిషేదాన్ని వ్యాపారులు సవాల్ చేస్తున్నారు. పోలీస్ శాఖ మినహాయిస్తే ఆహర నియంత్రణ, పర్యవేక్షణ విభాగం అధికారుల జాడ గుట్కా అక్రమ విక్రయాలపై మచ్చుకైనా కనపడటం లేదు. నిషేధం అమలైనప్పుడు మండల కేంద్రాలకు పరిమితమైన ఈ వ్యాపారం ఇప్పుడు పల్లె పల్లెకూ పాకింది.

ప్రమాదకరమైన గుట్కాలకు బానిసవుతున్న యువతను మేల్కొలిపేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడంలో ప్రభుత్వ మాత్రం పూర్తిగా విఫలమైంది. ప్రభుత్వం ఇప్పటికైనా అక్రమ గుట్కా వ్యాపారం పై దృష్టిపెట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రశాంతగా ఎంపీటీసీ ఉప ఎన్నికల నామినేషన్ విత్‌డ్రాలు

నిడమనూరు,జనవరి 6 మనంన్యూస్ ః ఎర్రబెల్లిలలో ఈ నెల 11 న జరగనున్న ఎంపీటీసీ ఉప ఎన్నికల గాను నామినేషను విత్‌డ్రాల కు చివరి రోజు శనివారం సాయంత్రం 3 గం॥ సమయం ఉండటంతో కాంగ్రెస్ ,టీడీపీ నుండి డమ్మిలుగా వేసిన అభ్యార్థులు దుసరి యాదయ్య,పగడాల మధు యాదవ్,ఐతరాజు సైదులు,కోమటి రాంమలింగయ్య, ఆయ పార్టీల నాయకులతో కలిసి వచ్చి విత్‌డ్రాలు ప్రశాతంగా ఉపసంహరించుకు నారు.మిగిలిన వారిలో మన్నెం వెంకన్న యాదవ్ టీఆర్ఎస్ అభ్యార్థి,పులుసు రామలింగయ్య టీడీపీ అభ్యార్థీ,సిద్ధనూరు వెంకటేశ్వర్లు కాంగ్రెస్ అభ్యార్థీలు బరిలో నిలిచినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏ.సురేంధర్ రెడ్డి తెలిపారు ఆయన వెంట ఎన్నికల రిటర్నింగ్ ఉప అధికారి తుంగతూర్తి వెంకటాచారి ,సీనియర్ అసిస్టెంట్ చారిలు ఉన్నారు.



విత్‌డ్రా చేసుకుంటున్న కాంగ్రెసు అభ్యర్థి దూసరి యాదయ్య,

రేపు ఉమ్మడి రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంటు



ఎస్సైలకు కరపత్రాన్ని అందిస్తున్న క్రికెట్ నిర్వాహకులు

హుజూర్‌నగర్, జనవరి6 మనంన్యూస్ ః సంక్రాంతి పండుగ సందర్భంగా విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఈనెల 8 నుంచి ఉమ్మడి రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంటు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గోపినాథ్, పల్లెక్రాంతి తెలిపారు. శనివారం క్రికెట్ టోర్నమెంటు ప్రారంభ కార్యక్రమానికి ఆహ్వానిస్తూ ఎస్సై రాణి, ట్రాఫిక్ ఎస్సై డి.వెంకటేశ్వర్లకు నిర్వాహకులు ఆహ్వాన పత్రికలు అందచేశారు. క్రికెట్ టోర్నమెంటు పాల్గొన్న వారు 7095081481, 9948991726 నెంబర్లను సంప్రదించవచ్చునన్నారు. ఈ కారక్రమంలో కౌన్సిలర్ జక్కుల నాగేశ్వరరావు, దుర్గాప్రసాద్, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణమాదిగ అరెస్టుకు నిరసనగా రాస్తారోకోలు



రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీస్ నాయకులు

హుజూర్‌నగర్‌టౌన్, జనవరి6 మనంన్యూస్ ః మందకృష్ణమాదిగ అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో శనివారం స్దానిక ఇందిరా చౌరస్తాలో రాస్తారోకో కార్యక్రమం చేపట్టారు. మందకృష్ణమాదిగను బేషరత్తుగా విడుదల చేయాలని, వర్గీకరణ బిల్లుకు ఆమోదం వచ్చేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడితేవాలన్నారు. ఈ కార్యక్రమంలో గల్లావెంకటేశ్వర్లు, చెడపంగు వినోద్, చింతిర్యాల నాగయ్య, కస్తాల ముత్తయ్య, ఆర్.వెంకటేశ్వర్లు, ముక్కంటి, ఎం.వెంకటేశ్వర్లు, శ్రావణ్‌కుమార్, దేవభిక్షం, శ్రీకాంత్; సైదులు, యేసు, రవి, ఉపేంద్ర, సైదులు, రామారావు, వెంకన్నలు పాల్గొన్నారు.

సమాచార హక్కు వికాస సమితి కో- కన్వినర్

దోరెపల్లి నాగరాజు



నియమాక పత్రం అందజేస్తున్న నియోజక వర్గ అధ్యక్షులు కూరకుల రవి యాదవ్

నిడమనూరు,జనవరి 6 మనంన్యూస్ ఃసమాచార హక్కు వికాస సమితి మండల కో కన్వినర్ గా దోరెపల్లి నాగరాజు నియమితులైనట్లుగా సమాచార హక్కు వికాస సమితి నాగార్జున సాగర్ నియోజక వర్గ అధ్యక్షులు కురాకుల రవి యాదవ్ తెలిపారు.శనావారం మండల కేంద్రంలో ఆయనకు నియమక పత్రం అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు వికాస సమితి ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సమాచార హక్కు చట్టం-2005 పై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం సమాచార హక్కు వికాస సమితి జిల్లా,నియోజక వర్గ, మండల,గ్రామ కమిటిలుగా విస్తరించడం జరుగుతుందన్నారు.దీనిలో బాగంగానే నిడమనూరు మండల కో కన్వినర్‌గా నాడరాజును నియమిస్తు నియోజకవర్గం ఉత్తర్వులు జారిచేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ పగిడిమర్రి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగను భేషరతుగా విడుదల చేయాలి



విలేకరులతో మాట్లాడుతున్న నల్లబోతు వెంకటేశ్వర్లు

నిడమనూరు,జనవరి 6 మనంన్యూస్ ః శాంతి యుతంగా దీక్ష నిర్వహిస్తున్న ఎమ్మార్‌పీఎస్ వ్యవ స్థాపకుడు మందకృష్ణ మాదిగను రెండవసారి జైలుకు పంపడం సీఎం కేసీఆర్ మూరఖత్వంమని నాగార్జున సాగర్ నియోజక వర్గ వార్డు మెంబర్స్ అధ్యక్షులు నల్లబోతు వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉంటూ కుల వర్గికరనకు శాంతియుతంగా చేస్తున్న దీక్ష న్యాయపరమైనదేనన్నారు. కేసీఆర్ అధికార బలంతో దొరల పాలన కొనసాగించి ప్రజాకుల సంఘల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం తగదని ద్వజమెత్తరు.ఇప్పటికైన తప్పు తెలుసుకుని మందకృష్ణ మాదిగను భేషరతుగా వెంటనే విడుదల చేసి ఎస్సీ కుల సంఘలకు క్షమాపన చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో ఒర్సు లింగయ్య,ఉన్నం శ్రీధర్,గడ్డం శేఖర్,పాల్వాయి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆదినారాయణరెడ్డి కుటుంబాన్ని

పరామర్శించిన ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నేరేడుచర్ల , జనవరి6 మనం న్యూస్ ః గత నెల 25న ఆస్ట్రేలియాలోని సిడ్ని నగరంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన ఇన్ఫోసిస్ ఉద్యోగి కోన ఆదినారాయణరెడ్డి (36) మృతదేహాన్ని వారి స్వగ్రామమైన నేరేడుచర్ల మండలం కందులవారి గూడెం గ్రామ పంచాయితీ పరిధిలో గల ఇంజమ్‌వారిగూడెంకు శనివారం తీసుకరాగా నల్లగొండ పార్లమెంటు సభ్యులు గుత్తా సుఖేందర్, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి సైలాభ్‌నాయక్, చెన్నబోయిన సైదులు గోపాల్‌నాయక్, జ్యోతిబాబు, మోతిలాల్‌నాయక్ తదితరులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సంతాపాన్ని తెలియచేశారు.



ఆదిరెడ్డి మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపి

నెల్లిబండ తండాలో గ్రామసభ


మాట్లాడుతున్న సర్పంచ్

తిరుమలగిరి, జనవరి 06, మనం న్యూస్ ః తిరుమలగిరి గ్రామ పంచాయతీ పరిధీలోని నెల్లిబండ తండాలో శనివారం నూతన గ్రామ పంచాయతీ ప్రతిపాదన కొరకు గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచ్ హరిశ్చంద్రు నాయక్ నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు పై ప్రజాభిప్రాయం అడుగగా వారు తమ తండాను తిరుమలగిరి గ్రామ పంచాయతీలోనే ఉంచాలని నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు అవసరం లేదని తండా వాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బత్తుల శ్రీను, గ్రామ కార్యదర్శి కె మారయ్య, నరోత్తం రెడ్డి, రవీందర్, తండా వాసులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

భానుపురి, జనవరి 6, మనంన్యూస్ ః ఈనెల 8న జిల్లాకేంద్రంలోని లక్ష్మినివాస్ రెసిడెన్సి వర్దెల్లి శ్రీహరి అపార్ట్‌మెంట్‌లో తెలంగాణ ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్‌పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీమహాలక్ష్మి కంటి ఆసుపత్రి సహాకారంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంఘం అధ్యక్ష,కార్యదర్శులు వర్దెల్లి మల్లయ్య, బెడద సోమయ్యలు తెలిపారు. సోమవారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఖైదీలకు స్టడీమెరియల్ అందజేత

సూర్యాపేట అర్బన్, జనవరి 6, మనంన్యూస్ ః జిల్లాకేంద్రంలోని జైలులో ఉండే ఖైదీలకు అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం అక్షరాభ్యసం కోసం జిల్లా రెండవ అధనపు జడ్జి ఎస్‌కె రజాక్ ఉల్‌జుమా చేతుల మీదుగా పలకలు, పెన్నులు, పెన్సిళ్లు, నోట్‌పుస్తకాలు, బోర్డులు, చార్టులు, కథల పుస్తకాలు పంపిణిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు లేకపోవడంతో క్షణికావేశం వలన తప్పులు చేసి ఖైదీలుగా మారుతున్నారన్నారు. చదువు నేర్చుకోవడం వల్ల వ్యక్తి పరివర్తనం చెంది మంచి, చెడులను తెలుసుకొని సమాజంలో మంచి వ్యక్తిగా మారాలని కోరారు. ఖైదీల పట్ల అంద రౌ ప్రేమ కలిగి ఉండాలని తెలిపారు. ఈ జైల్‌లో ప్రత్యేక విద్యావాలంటర్‌ను కూడా నియమించినట్లు తెలిపారు. సామాజిక సేవలు అందిస్తున్న అక్షర ఫౌండేషన్‌ను అభినందించారు. ఈకార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్‌రెడ్డి, సబ్‌జైలు సూపరిండెంట్ జె. నెహ్రు, అక్షర అధ్యక్షులు కాకి రాంరెడ్డి, బాలాజి, సిహెచ్. శంకర్, లీగల్ సర్వీస్ సిబ్బంది పద్మావతి, బాషానాయక్, సురేందర్‌రెడ్డి, సబ్‌జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత ఆక్యుపంక్చర్ వైద్యశిబిరం

హుజూర్‌నగర్‌టౌన్, జనవరి6 మనంన్యూస్ ః షిర్డిసాయి సమాజవారి ఆధ్వర్యంలో నేడు స్ధానిక సాయిబాబా కళ్యాణ మండపం నందు డాక్టర్ నేలపట్ల సుధీర్ సహకారంతో ఉచిత ఆక్యుపంక్చర్ వైద్యశిభిరం, అవగాహాన సదస్సు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు త్రిపురమల్లు అంజయ్య, కార్యదర్శి ఒరుగంటి నాగేశ్వర రావులు శనివారం జరిగిన సమావేశంలో తెలిపారు. ఈ శిభిరంలో శరీరంలోని వివిధ భాగాల సంబంధించిన నొప్పులు, అస్తమా, ఎలర్జీ, సోరియాసిస్, చర్మవ్యాధులు, డయాబెటిస్ వంటి అనేక రకాల వ్యాధులకు చికిత్స నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని పట్టణ పరిధిలోని ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు.

దొంగతనానికి పాల్పడ వ్యక్తి అరెస్టు, రిమాండ్

మేళ్ళచెరువు, జనవరి6 మనంన్యూస్ ః మండల కేంద్రంలో ఈనెల 4న నానిబాల భవాని, వెంకటేశ్వర్లు వారి ఇంటికి తాళం వేసి పనులకు వెళ్ళారు. వేపల సింగారం గ్రామానికి చెందిన నందిపాటి వంశీ ఇంటితాళం పగులకొట్టి ఇంట్లో ఉన్న సుమారు రూ.90వేల విలువైన బంగారం చైను, జుకాలు, లాకెట్, మూడు జతల చెవు దిద్దులను దొంగిలించారు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయింది. ఈనెల 5న వాహనాలు తనిఖీలు చేస్తుండగా అనుమానస్పదంగా వ్యవహరిస్తున్న నందిపాటి వంశీని పట్టుకొని విచారణ చేయగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. అతని నుంచి దొంగిలించబడ్డ వస్తువులను రికవరీ చేసి శనివారం కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

తిరుమలగిరి సాగర్ జనవరి 06, మనం న్యూస్ః ఈ నేల 21న హైదంాబాద్ ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో జరిగే బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు పరమేష్ అన్నారు. శనివారం తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీసీ ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. నాచియప్పన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని వారు కొరారు. బీసీలకు విద్య ఉద్యోగాలో క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తి వేయాలన్నారు. బీసీ వర్గాలకు చేందిన ఉపాధ్యాయులకు వేతనం తో కూడిన సెలువులు మంజూరు చేయాలని సూచించారు. రాష్ట్ర మహాసభలకు సంఘం అద్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, కేంద్ర మంత్రి హన్సరాజ్ గంగారాం, రాష్ట్ర మంత్రులు ఈటేల రాజేందర్, జోగు రామన్న యాదవ్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నిరంజన్ వార టు ముఖ్య అతిథులుగా హాజరైతున్నారని వారు తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభలను ఉపాధ్యాయులు అధిక సంఖ్యంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల అధ్యక్షులు మొక్క పరుశురాం, కార్యదర్శి నల్లబోతు వెంకన్న, కొంగురి సత్యానారయణ, పున్న చంద్రకళ, శెట్టి శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాపోలు పరమేష్

నేడు ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలి


విలేకరులతో మాట్లాడుతున్న మొక్క పరుశురాం

తిరుమలగిరి సాగర్ జనవరి 06, మనం న్యూస్ః నేడు సిద్దిపేట జిల్లా గద్వాల్‌లో టీసీపీఎస్ఈయు ఆద్వర్యంలో తలపేట్టిన సిపిఎస్ ఉద్యోగుల ఆయుత ధర్మదీక్షను వి.యవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు మొక్క పరుశురాం అన్నారు. శనివారం తిరుమలగిరి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల భవిషత్‌ను అంధకారంగా మార్చిన సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఐదు ఏళ్ళు పనిచేసిన ప్రజా ప్రతినిధికి పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వం 30 ఏళ్ళు సేవలందింస్తున్న ఉదోయ్గులకు ఎందుకు ఇవ్వరని వారు ప్రశ్నించారు. పెన్షన్ అనేది బిక్ష కాదు ఉద్యోగుల హక్కు అన్నారు. హైకోర్టు దీక్షకు అనుమతి ఇవ్వగా, ఉద్యోగులు శాంతియుతంగా దీక్ష చేస్తామన్న ప్రభుత్వం అడ్డుకోవడం శోచనియం అని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం దిగివచ్చేలా కేసీఆర్ సొంత నియోజకవర్గంలో దీక్ష రుపకల్పన చేస్తున్నామన్నారు. సిపిఎస్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంగురి సత్యానారయణ, రాపోలు పరమేష్, నల్లబోతు వెంకన్న యాదవ్, తిరుమలగిరి పాఠశాల ఇంచార్జీ సుహాసిని, మోతిలాల్, నోవా, శ్రీనివాస్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

2019లో బిజేపి గెలుపు ఖాయం


జేండా ఎగరవేస్తున్న గంగిడి మనోహర్‌రెడ్డి

సంస్దాన్ నారాయణపురం, జనవరి06, మనం న్యూస్ ః 2019లో బిజేపి అదికారంలో రావడం ఖాయంమని బిజేపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి గంగిడి మనోహార్‌రెడ్డి అన్నారు.శుక్రవారం నాడు సాయిత్రం బిజేపి కార్యకర్తలతో కలసి మర్రిబావి తండాలో బిజేపి జేండాను అవిష్కరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిజేపి పార్టీ పై ప్రజలు పెద్ద ఎత్తున మక్కు చూపుతుంరన్ని అన్నారు.బిజేపి పార్టీ బలోపితం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు.తండాలో వున్న సమస్యలను తండా వాసులను అడిగి తెలుసుకున్నారు.బిజేపి అదికారంలోకి వస్తే మారుమూల గ్రామాలు, తండాలు మరింతగా అభివుంది చేందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బచ్చునగోని దేవేందర్, ఎంపిటిసి ఆత్కురి స్వప్న రాములు, సత్తయ్య, జక్కర్తి బిక్షం, సామ నర్సింహ్మా,మోగవత్ రాజు, అంబోతు రాజు, శంకర్,రాజు, బాగ్య నాయక్, తదితరులు పాల్గోన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు


గాత్ తండాలో పశువులకు టీకాలు వేస్తున్న డాక్టరు నాగర్జునరెడ్డి

తిరుమలగిరి సాగర్ జనవరి 06, మనం న్యూస్ ః తిరుమలగిరి మండల పరిధిలోని గాత్ తండ, తూటిపెట తండ, లక్ష్మీపురం తండల్లో ఉచితంగా పశువులకు గాలికుంటు వ్యాధులు నివరణకు టీకాలు వేవారు. శనివారం తిరుమలగిరి పశు సంవర్ధన శాఖ ఆద్వర్యంలో టీకాలు వేస్తున్నట్లు డాక్టరు నాగర్జునరెడ్డి తెలిపారు. ప్రతి 6నెలలకు ఒక్కసారి పశువులకు టీకాలను వేయించుకుంటే వ్యాధులు రాకుండా జాగ్రత తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ ఆఫీసర్ వెంకట నర్సు, చిట్టిపోలు శ్రీనివాస్, సిబ్బంది ఆంగోతు శంకర్ నాయక్, గామయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

టీమాస్ ఆధ్వర్యంలో దద్దనాల చెరువుకాలనీ పరిశీలన

హుజూర్‌నగర్, జనవరి6 మనం న్యూస్ ః పట్టణంలోని దద్దనాల చెరువు కాలనీ టలో శనివారం టీమాస్ ఆధ్వర్యంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీమాస్ నాయకులు నాగారపు పాండు మాట్లాడుతూ కాలనీ ఏర్పడి 18 సంవత్సరాలు దాటినా కాలనీలో కనీస



సౌకర్యాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టకపోవడం దారుణమన్నారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందించాలని మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీమాస్ బృందం నాయకులు పులిచింతల వెంకటరెడ్డి, ము లకలఎల్లి సీతయ్య, శీతల రోషపతి, పల్లె వెంకట రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న టీమాస్ బృందం

గ్రామంలో విద్యుత్ అధికారుల హల్‌చల్

చివ్వెంల, జనవరి 6, మనంన్యూస్ః గ్రామాల్లో విద్యుత్ బిల్లులు చెల్లించని ఇండ్లపై విద్యుత్ అధికారులు శనివారం హల్‌చల్‌చేశారు. శనివారం మండలకేంద్రంలో నల్లగొండ నుంచి విద్యుత్ బిల్లులు వసూళ్లు చేయడానికి వచ్చి ఇంట్లో మనుషులు లేకున్నా వైర్లు కట్‌చేసి ఇంట్లో ఉన్న వారితో బలవతంగా బిల్లులు కట్టించుకున్నారు. సుమారు ఐదుగురు అధికారులు విద్యుత్ కనెక్షన్‌లు చెల్లించని ప్రజలపై బెధిరింపులతో విద్యుత్ బిల్లులు కట్టాలని హుక్కుం జారీచేశారు. మండలంలో 10600 కనెక్షన్‌లు ఉండగా మండలకేంద్రంలో 580కనెక్షన్‌లు ఉన్నాయి. విద్యుత్ అధికారులు విద్యుత్ మీటర్లపై అడ్డగోలుగా చార్జీలు వసూళ్లు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస ్తున్నారు. విద్యుత్ బిల్లులు చెల్లించకుండా ఉన్న మండలకేంద్రంలో 26వ ంందిపై కేసులు పెట్టి కనెక్షన్‌లను తొలగించారు. ఇంట్లో ఎవ్వరు లేని సమయ ంలో విద్యుత్ అధికారులు కనెక్షన్‌లు తొలగిస్తున్నారని పాత బకాయిలు ఒకరి పేరుపై ఉంటే మరోకరిపై బిల్లులు చెల్లించాలని ఇబ్బందులకు గురిచేస ్తున్నారు. కట్టని వారిపై నోటీసులు జారీచేసి ఇష్టానుసారంగా బిల్లులు వసూళ్లు చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని అధికారులను ప్రశ్నిస్తే వారు బిల్లులు కొట్టి ఇవ్వడం వరకే మాపని ఏమైన



ఇండ్లపై దాడులు నిర్వహించిన బిల్లులు వసూళ్లు చేస్తున్న విద్యుత్ అధికారులు

అభ్యంతరాలు ఉంటే జిల్లాకేంద్రంలోని డీఈ కార్యాలయానికి వెళ్లి సర్వేస్ నెంబర్‌పై డిడి తీయాలని సూచించారు. ఇలా ఎవ్వరు లేని సమయంలో కనెక్షన్‌లు తొలగించడంపై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పేటలో ప్రారంభమైన త్యాగరాజ ఆరాధనోత్సవాలు



ప్రారంభిస్తున్న సుధాబ్యాంక్ చైర్మన్ మీలా సత్యనారాయణ

సూర్యాపేట, మనంప్రతినిధిః సూర్యాపేటలో త్యాగరాజ ఆరాధనోత్స వాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సుధాబ్యాంక్ యాజమా న్యం ఆధ్వర్యంలో గత 15సంవత్సరాలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం 4గం టలకు బ్యాంక్ నుంచి త్యాగరాజ చిత్రపటాన్ని ఊరేగింపుగా గాంధీపార్క్ వద్దకు తీసుకెళ్లారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సుధాబ్యాంక్ వ్యవస్థాపక చైర్మన్ మీలా సత్యనారాయణ, పబ్లిక్‌క్లబ్ కార్యదర్శి కట్కూరి గన్నారెడ్డి, బ్యాంక్ ఎండి పెద్దిరెడ్డి గణేష్, వైస్‌చైర్మన్ పోరెడ్డి మధుసూదన్ రెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ త్యాగరాజ ఉత్సవాలను నిర్వహించడం ద్వారా పట ్టణ ప్రజలకు సంగీత, సాహిత్యం, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆకర్షితు లు అవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సూర్యాపేటకు చెందిన సూ ర్యా సిస్టర్స్ స్వరకోయిల శ్రీమతి కోమల వినోద్, రాగసుధామహి, శ్రీమతి అవనజసతీష్‌లు చేసిన గాత్ర కచేరి ఆకట్టుకుంది. పేరిణి వెంకట్ బృందం చేసిన నృత్యాలు ఉత్తేజపరిచాయి. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్లు మీలా మహదేవ్, కోటగిరి రాధాకృష్ణ, భోనగిరి భాస్కర్, పొనుగోటి నిర్మల, అనం తుల ప్రభాకర్, దంతాల శ్రీనివాసునాయుడు, శ్యామల అశోక్, శంకర్‌లాల్, పాలవరపు జనార్దన్, శశీధర్, గండూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



గాత్రకచేరి చేస్తున్న సూర్య సిస్టర్స్

ఫైళ్ల పౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే ఫైళ శేఖర్‌రెడ్డి

వలిగొండ, జనవరి 6 మనం న్యూస్ ః వలిగొండ, మల్లేపల్లి గ్రామాలలో ఆకస్మికంగా మృతిచెందిన ఇరువురి కుటుంబాలకు ఫైళ్ల పౌండేషన్ ఆద్వర్యంలో ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్‌రెడ్డి ఒక్కొక్కరికి 10 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. వలిగొండ పట్టణానికి చెందిన పొలేపాక రమేష్, మల్లేపల్లికి చెందిన సత్తయ్య కుటుంబాలకు గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా 10 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మారగోని జంగయ్యగౌడ్, ఎంపీటీసీ ఐటిపాముల జ్యోతి సత్యనారాయణ, బీసీ సంఘం అద్యక్షులు సాయిని యాదగిరి, నాయకులు ఎల్లంకి నాగరాజు, స్వామి, సుధాకర్, రఘుపతి, శ్రీశైలం, యాదగిరి, సత్తయ్య పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు



సంస్థాన్ నారాయణపురం, జనవరి06, మనం న్యూస్ ःమండలంలోని సర్వేల్ గ్రామంలో ఎల్‌బినగర్ కామినేని జనరల్ ఆసుపత్రి వారి సౌజన్యంతో హాన్ డ్రెడ్ ఫర్ హాన్‌డ్రెడ్ పౌండేషన్ ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వ హించారు.ఈ సందర్భంగా 245 మందికి ఉచిత వైద్యపరిక్షలు నిర్వహి ంచారు.రోగులను పరిక్షించి ఉచితంగా మందులను పంఫిణి చేశారు.బిపి, షుగర్, కంటి దంతా పరిక్షలు నిర్వహించి మందులను అందజేశారు.ఈ శిభి రాని సర్పంచ్ మానుపాటి సత్తీష్ కూమార్, ప్రారం భించారు.ఈ కార్యక్రవ ంంలో కామినేని జనరల్ ఆసుపత్రి డాక్టర్లు చైతన్య డాక్టర్ మురళి, మనోహార్, పౌండేషన్, నిర్వహకులు రాంబాబు, నర్సిరెడ్డి, శివ, సిబ్బంది, అనిరూప్, డా నికి ల్,డాక్టర్ రమేష్, తదితరులు పాలో ్గన్నారు.నారాయణపురంలో మండల కేంద్రంలో సిఎస్ఆర్ ఆసుపత్రి ఆద ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించా రు.ఈ శిభిరాని గ్రామ సర్పంచ్ ఎర్పుల అంజమ్మ, ప్రారంభించారు.ఈ సంద ర్భంగా 400మందికి రక్త పరి క్షలు నిర్వహించి మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యండి చిలక నర్సింహ్మారెడ్డి, డాక్టర్లు ఉమాకాంత్, పరూదీని, గణేష్, మేనే జర్ నాయుడు, మార్కేటింగ్ ఆధికారి రాము, అనిల్, రాజు, మహేష్, తదిత ులు పాల్గోన్నారు.

సిమెంటు ట్యాంకర్ ఢీ కొనడంతో ఒకరి మృతి



ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి

నేరేడుచర్ల , జనవరి6 మనంన్యూస్ ః నేరేడుచర్ల మండల కేంద్రంలోని హుజూర్‌నగర్ రోడ్డులో టీవిఎస్ మీద ప్రయాణి ్తున్న కొణతం గోపిరెడ్డి(60)రోడ్డు క్రాస్ చేస్తున్న సమయంలో హుజూర్ నగర్ నుంచి మిర్యాలగూడ వైపు వెళుతున్న సిమెంటు ట్యాంకర్ వెనుక నుంచి డీ కొట్టిన సంఘటనలో ఆ వ్యక్తికి తీవ్రగ ాయాలు కాగా మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఆస్పుత్రికి తీసుకవెళుతున్న సమయంలో మార్గమధ్యలో మృతి చెందినారని ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నేరేడు చర్ల ఎస్సై కె.నరేష్ తెలిపారు.

రంగస్థల కళాకారులకు బస్‌పాసు రాయితీ కల్పించాలి



మాట్లాడుతున్న దొంతగాని సత్యనారాయణ

హుజూర్‌నగర్, జనవరి6 మనంన్యూస్ ః కళాకారులకు బస్ పాసు రాయితీ, డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతగాని సత్యనారా యణ అన్నారు. శనివారం స్థానికంగా జరిగిన కళాకారులసమా వేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జానపద కళాకారులకు ఇన్సూరెన్సు పథకంలో భాగంగా 5,500ల మంది కి గుర్తింపు కార్డులు అందించడం అభినందనీయమన్నారు. కళా కారులకు రంగస్థల పరదాలు, మైకులు, సంగీత పరికరాలు, ఆర్థిక సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళా కారులు జగన్‌మోహన్‌రెడ్డి, జొన్నలగడ్డ గోవింద్, భద్రాచలం నాగిరెడ్డి, సోమగాని రాములు, రమేష్, సైదులు, పిచ్చ య్య, వెంక టి, ప్రవాని, రవి, ప్రసాద్; గురుబ్రహ్మాచారి పాల్గొన్నారు.

కార్మికులకు కనిస వేతనాలను ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతూన్న నాయకుల

సంస్థాన్ నారాయణపురం, జనవరి06, మనం న్యూస్ ःకేంద్ర రాష్ట ప్రభుత్వ పధకాల్లో పనిచేస్తున్న స్కీం కార్మికు లకు కనిస వేతనాలను అందజేయాలని సిఐటియు ఉపాధ్యక్షులు దోనూరి నర్సిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మద్యహ్నా బోజన కార్మికులకు నెలకు కనిసం వేతనం రూ .18వేలు అందించాలని డిమాండ్ చేశారు.ఈఎస్ఐ, పిఎఫ్, సౌక ర్యము కల్పించాలన్నారు.వంట ప్రదేశములో మౌళిక వసతులు కల్పించాలన్నారు.గ్రుడ్లు, గ్యాస్ ప్రభుత్వం సరాపర చేయాలన్నా రు.విద్యార్థులకు రోజుకు రూ.10లు ఇవ్వాలని కోరారు. ఈ కారక్రమంలో మద్యహ్నా బోజన కార్మిక సంఘం సిఐటియు అనుభంద సంస్ద అధ్యక్షులు సిహెచ్ చంద్రమ్మ, కార్యదర్శి బి చంద్రకళ కె స్వరూప,లక్ష్మిమ్మ, పి అరుణ, ముత్తమ్మ, మంజుల, సంతోష, తదితరులు పాల్గోన్నారు.

దినఫలం (జనవరి 7)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

తలపెట్టిన పనులు నెరవేరుతాయి.ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి.ఆర్థికంగా పురోగతి సాధించే అవకాశాలున్నాయి. ఉద్యోగ పరిస్థితులు కూడా సానుకూలంగా ఉంటాయి.సహోద్యోగుల ఒత్తిడి పెరుగుతుంది.కోర్టు వివాదాలు మీకు అనుకూలంగా పరిష్కారమవుతాయి.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయానికి లోటు ఉండదు.కానీ ఖర్చులు పెరిగి, ఒక్కో సారి అప్పులు చేయాల్సి వస్తుంది.పెళ్లి ఏర్పాట్లలో నిమగ్నం అవుతారు.ప్రేమ వ్యవహారాల్లో ఆశించిన సహకారం లభించకపోవచ్చు.ఆరోగ్యం చికాకు కలిగిస్తుంది.ఉద్యోగ పరిస్థితులు నిరాశ కలిగిస్తాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఉద్యోగంలో పైఅధికారుల మెప్పు పొందుతారు.ఇష్టపడిన ప్రాంతానికి బదిలీ అయ్యే సూచనలున్నాయి.అదనపు బాధ్యతలు ఉంటాయి.ఆదాయం బాగానే ఉంటుంది.ప్రేమ, పెళ్లివ్యవహారాలకు అనుకూల సమయం.కోర్టు కేసులు అనుకూలంగా పరిష్కారం అవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఇష్టం లేని ప్రాంతాలకు బదలీ అయ్యే సూచనలున్నాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఖర్చులు అదుపు తప్పుతాయి. ఆరోగ్యం కుదుటపడుతుంది. బంధుమిత్రులు అవసరానికి ఆదుకోరు. ఓ కుటుంబ సభ్యుడి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

అడపా దడపా ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. బంధుమిత్రులతో వాగ్వాదాలకు దిగకండి. ఆవేశకావేషాలకు ఇది సమయం కాదు. ఖర్చులకు కళ్లెం వేయాలి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ప్రేమ వ్యవహారాలు విజయవంతం కాకపోవచ్చు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఇంట్లో మనశ్శాంతి నెలకొంటుంది. ఆదాయం నిలకడగా ఉంటుంది. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. అర్ధాష్టమ శని కారణంగా తరచూ ఆరోగ్య సమస్యలు ఎదురవుతుంటాయి. కోర్టు కేసులు సంతృప్తికరంగా పరిష్కారం అవుతాయి. పని భారం బాగా పెరుగుతుంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

ఉద్యోగంలో తోటి ఉద్యోగులు తమ అవసరాలకు మిమ్మల్ని ఉపయోగించుకుంటారు. రియల్టీ రంగంలోని వారికి కలిసి వచ్చే కాలం. ప్రయాణాలు ఎక్కువవుతాయి. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు చాలావరకు ఫలిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత అన్నట్టుగా ఉంటుంది.గృహ సమస్యలు చికాకు పెడతాయి.ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయి.శుభ కార్యాలకు సంప్రదింపులు జరుపుతారు.ప్రేమల్లో తొందరపడకండి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఉద్యోగం మారడానికి గట్టి ప్రయత్నాలు చేస్తారు. ప్రస్తుతం ఉన్న ఉద్యోగంలో చికాకులు పెరుగుతాయి. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. ప్రేమలకు దూరంగా ఉండండి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఇల్లు మారాలని నిర్ణయించుకుంటారు. స్థాన చలనానికి కూడా అవకాశం ఉంది. ఆదాయం బాగున్నా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాలు మిమ్మల్ని ఇబ్బంది పెడతాయి.పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ప్రయాణాలు చేయాల్సి రావచ్చు.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అన్ని విధాలా అనుకూలమైన సమయం. వృత్తి ఉద్యోగాలలో అనుకూలత ఉంటుంది. సమాజంలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆదాయం పెరుగుతుంది. బంధు మిత్రులకు సహాయం చేస్తారు. పిల్లలకు సంబంధించి శుభ వార్తలు వింటారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఆదాయానికి లోటు ఉండదు. అప్పులు తీర్చే ప్రయత్నం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. జీవిత భాగస్వామి ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి.

రెడ్‌కలర్ డేను నిర్వహించిన స్మార్ట్ స్కూల్



విద్యార్థులతో అద్యాపక బృందం

కోదాడ,జనవరి 06 మనంన్యూస్ ః స్థానిక స్మార్ట్ స్కూల్ జూనియర్ దీమ్‌డేస్‌లో భాగంగా శనివారం రెడ్‌కలర్ డేను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎరుపురంగు యొక్క షేడ్స్ జూని యర్‌కు ప్రకాశవంతమైన మరియు ఉల్లాస వంతమైన అనుబూతిని ఇచ్చాయి.ఎరుపు రంగు ఉత్సాహాన్ని జీవితాని,శక్తిని సూచిస్తుంది.పిల్లలు ఎరుపురంగు ప్రాముఖ్యతను తెలియజేసేలా ఎరుపు,గులాబి,ఎరుపు రంగు టెడ్డి,ఎరుపు కారు,ఎర్ర యాపిల్స్,ఎర్ర చెర్రీస్,ఇక్కడ ఎరుపు,అక్కడ ఎరుపు ప్రతి చోట ఎరుపు అనుకుంటూ జూనియర్స్ ఒక అద్భుతమైన రెడ్‌కలర్ డేను గడిపారు.పిల్లలు చేసిన రెడ్ పేపర్ క్రాప్‌ను ప్రదర్శించారు.

విద్యార్థులు ఎరుపు దుస్తులతో ఎంతో అందంగా ఉన్నారు.విద్యార్థులు కొందరూ ఇంటి నుండి తీసుకొచ్చిన ఎరుపు వస్తువులు ఎందరినో ఆకట్టుకొన్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, పిల్లలు,పేరేంట్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిరోజూ గ్రీన్‌డే పాటించాలి

- వ్యక్తిత్వ వికాస నిపుణులు పూర్ణ శశికాంత్



సమావేశంలో మాట్లాడుతున్న పూర్ణశశికాంత్

.మునగాల,జనవరి 06 మనంన్యూస్ ః స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వ్యక్తిత్వ వికాస నిపుణులు పూర్ణ శశికాంత్ పాల్గొన్ని మాటాడుతూ వచ్చే నాలుగు నెలలు ఎండాకాలం ఉంటుందని హరితహారంలో నాటిన మొక్కలను రక్షించాల్సిన భాద్యత అందరిపై ఉందని, ప్రతి రోజూ కనీసం 10 నిమిషాల సమయం కేటాయించి మొక్కలకు నీరుపోయాలని అదేవిధంగా ప్రతిరోజూ గ్రీన్‌డే పాటించాలని కోరారు. తదనంతరం పిల్లలకు లక్ష్యాలను ఏర్పరచుకొని జీవితంలో ఆదర్శంగా జీవించాలని సమస్యలు ఎదురైనప్పుడు కొంగిపోకుండా ధైర్యంగా ఎదుర్కొని చదువులలో ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ ఓరుగంటి రవి,ఉపాధ్యాయులు వీర బాబు, పొనుగూటి రంగ,చాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

పదవతరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి



మాట్లాడతున్న సైదులుగౌడ్

గరిడేపల్లి , జనవరి6 మనంన్యూస్ ః పదవతరగతి విద్యార్థులు చక్కటి ప్రణాళికలతో చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని బొల్లగాని సైదులుగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌యస్ కల్మల్‌చెరువు పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం వేళలలో అల్పాహారం అందించేందుకు సైదులుగౌడ్ ముందుకు వచ్చాడు. శనివారం ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి ఎల్.వెంకన్న ప్రారంభించి మాట్లాడుతూ వార్షిక పరీక్షలు పూర్తియ్యే వరకు ప్రతిరోజు సాయంత్రం పూట విద్యార్థులకు అల్పాహారం అందించడం అబినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గురునాధం, కృష్ణ, పద్మజ, విజయకుమారి, సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటిపన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలి



ఇంటి బిల్లులు వసూలు చేస్తున్న స్పెషల్ టీం

హుజూర్‌నగర్‌రూరల్, జనవరి6 మనంన్యూస్ ః మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో ఇంటి పన్నుల వసూళ్ళ కోసం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపిడిఓ శంకరయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రజలందరూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలన్నారు. పన్నులు చెల్లిస్తేనే అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాధికాఅరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, ఈఓపీఆర్డీ జ్యోతి, అనిల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో 14న గోదాదేవి కళ్యాణం



గోదాదేవి కళ్యాణ కరపత్రాన్ని అందజేస్తున్న చిన్న జియస్వామి

వలిగొండ, జనవరి 6 మనం న్యూస్: వేంకటాపురం శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఈనెల 14న నిర్వహించే గోదాదేవి కళ్యాణానికి సంభంధించిన కళ్యాణానికి సంబం ధించిన కరపత్రాన్ని మండల శాసనం ముచ్చింతలలో చిన్న జియ స్వామి చేతులమీదుగా మత్స్యగిరిగుట్ట చైర్మన్ తుమ్మల వెంక ట్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ గుత్తా మనోహర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిరు,పెద్ద వ్యాపారస్తులతో స్వచ్ఛ సర్వేక్షణ్ గురించి అవగాహన సదస్సు

కోదాడ,జనవరి 06మనంన్యూస్ ః కోదాడ పురపాలక సంఘ కమిషనర్ పట్టణంలోని చిరు,పెద్ద వ్యాపారస్తులతో శనివారం సమావేశం ఏర్పాటుచేసి,స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం దుకాణాదారులకు ప్లాస్టిక్ వాడకం నిషేదంపై పూర్తి అవగాహన కల్పించారు.పట్టణంలోని ప్రతి దుకాణదారులందరూ వారి షాపులో ఉండే చెత్తను రెండు గుట్టలలో తడి మరియు పొడి చెత్తను వేరుచే యాలని సూచించారు.దుకాణాదారులందరూ బహిరంగ మల మూత్ర విసర్జన నిషేదంపై అవగాహన కల్పించారు.తడి మరియు పొడి చెత్తను వీధులోకి వచ్చే,పురపాలక వాహనాలకు అందిం చాలన్నారు. ఈ నియమాలను ప్రతి ఒక్క దుకాణాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్స్‌పెక్టర్ డి శ్రీను,పి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ 22వ వర్ధంతిని జయ ప్రదం చేయండి

వైరా జనవరి 06 మనం న్యూస్ : స్వర్గీయ ఎన్‌టి రామారావు 22వ వర్ధంతిని జయప్రదం చేయాలని తెలుగు యువత, తెలుగు దేశం పట్టణ కమిటి ఆద్వర్యంలో ఖమ్మం, భద్రాది కోత్తగూడెం రెండు జిల్లా నృత్య పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షులు చెరుకూరి చలపతిరావు, తెలుగు యువత రాయల నారాయణ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నెల 18తేదిన సాయంత్రం 5గంటలకు వైరా గాంధీ చౌక్‌లో నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈసక్తిగల ఈ క్రింది నంబర్లుకు 9032625272, 9346670745లకు సంప్రదించాని కోరారు మొదటి బహుమతి రూ5116, ద్వితీయ బహుమతి రూ 4116, తృతీయ రూ 3116 వీటితో పాటు కన్సోలేషన్ బహుమతులు కలవని వారు తెలిపారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న జెడ్పిటీసీ బో్రా ఉమాదేవి

వైరా, జనవరి 06, మనం న్యూస్ : వైరా ఇందిరనగర్(శాంతినగర్) లో యంపి పోంగులేటి శ్రీనివాసరెడ్డి నిధులతో శనివారం యంపిపి బొంతు సమత, జెడ్పిటీసీ సభ్యురాలు బో్రా ఉమాదేవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ యంపి 3లక్షల నిధులలతో నిర్మించటం జరగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూతకాని జైపాల్, ముళ్ళపాటి సీతారాములు,వార్డు మెంబర్ మోదుగు లక్ష్మయ్య, తేలప్రోలు నరసింహరావు, మిట్టపల్లి నాగి, చింతనిప్పు సుధాకర్, కరిసే తిరమలరావు, కోమ్ము నాగేశ్వరరావు, కరిసే రమేష్,మచ్చా రామారావు,రేచర్ల సత్యం, అయిలూరి మోహన్ రెడ్డి, పోలా శ్రీను,దార్న శేఖర్, షేక్ ఖాదర్, పణితి సైదులు, షేక్ రహీం, పర్సా రవి తదితరులు పాలొన్నారు.

కేసీఆర్ కిట్‌ను పంపిణీ చేసిన డాక్టర్ : సుధీర్‌నాయక్



కేసీఆర్ కిట్టు అందజేస్తున్న డాక్టర్ సుదీర్‌నాయక్

పినపాక జనవరి 06, మనం న్యూస్ : కరకగూడెం మండలంలోని కుర్నవల్లి గ్రామానికి చెందన కోట ప్రవళిక శనివారం పినపాక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది కేసీఆర్ కిట్టును అందిచారు. ఉదయం పురిటి నొప్పుటతో కోట ప్రవళిక ఆసుపత్రికి రాగా పరీక్షించిన వైద్య సిబ్బంది సాదారణ ప్రసవం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదర్, హెయిఓ వెంకటస్వామి, హెఎలు వెంకట్, ప్రవీన్, ఎయన్‌మ్స్ సరస్వతి, ఆశ తదితరులు పాల్గొన్నారు.

చేతిపంపు నిర్మాణం చేసిన సర్పంచ్ వాలీ

వైరా, జనవరి 06, మనం న్యూస్ : వైరా 17 వార్డు రాజశేఖర్‌నగర్‌లో వైరా ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ నిధులతో చేతిపంపు నిర్మాణాన్ని సోమవరం (వైరా) సర్పంచ్ బాణోత్ వాలీ శంకుస్థాపన చేశారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సభలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై వైరా ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ నిత్య శ్రమిస్తున్నారని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ యంపిపి తన్నీరు జ్యోతి, తన్నీరు నాగేశ్వరరావు, మాదినేని ప్రసాద్,బాణోత్ కృష్ణ, మిట్టపల్లి సత్యంబాబు, ముదిగొండ పుల్లయ్య, లింగారావు, వెంకట్ గౌడ్ ,రాము, అప్పారావు, తరపతిరావు, పోట్లపల్లి నాగేశ్వరరావు, తన్నీరు కిశోర్, సూర్యదేవర శ్రీదర్ ,విలాసాగర్ ,కాంపెల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

కోణిదెన సత్యం 19 వర్ధంతి సభలో బొంతు రాంబాబు



జండాను అవిష్కరిస్తున్నా నల్లమోతు వెంకటనారాయణ

వైరా జనవరి 06 మనం రూరల్ న్యూస్ : రైతాంగాన్ని గిట్టుబాటు ధరల కోసం ప్రజా సమస్యల పరిష్కరం కోసం సాయుధ రైతాంగ పోరాట స్పూర్తితో ఉద్యమాలని నిర్మించే అవసరం ఉందని సిపిఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు బొంతు రాంబాబు అన్నారు.శనివారం వైరా మండల గొల్లెన్‌పహడు గ్రామాంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొణిదెల సత్యనారాయణ 19 వర్ధంతి సభ కిలారు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో అయన మాట్లాడుతూ ఈ ప్రాంత తోలితర కమ్యూనిస్టులు కోణదెన సోదరులని అన్నారు. కోణిదెన సీతారామయ్య దళ కమెండర్‌గా రజాకారులపై పోరాటం చేసిన యోదుడని అన్నారు. తోలుత కోణిదెన సత్యనారాయణ స్థూపం వద్ద పార్టీ జండాను నల్లమోతు వెంకటనారాయణ అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులతో పాటు ఆ గ్రామా శాఖాకార్యదర్శి అమరనేని వెంకటేశ్వరరావు, కొణిదెన దర్మారావు, రాజేంద్రప్రసాద్, రాజాబాబు, వెంపటి సత్యం పాలొ న్నారు.

– చిత్తారి ఎల్లయ్యకు నివాళి

వెరా మండల అష్ణగుర్తి గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సీని యర్ నాయ ుకులు చిత్తారి ఎల్లయ్య (80) అనారోగ్యంతో శనివారం మృతి చెందగా సిపిఐ (ఎం) జిల్లా కమిటి సభ్యులు బొంతు రాంబాబు, మండ ల సీనియ ర్ నాయకులు కొణిదెన కోటేశ్వరరావు మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు బోడేపూడి వీరభద్రం, మడిపల్లి రాంబాబు, చిత్తారు నాగరాజు, మృతదేహంపై ఎర్రజండాను కప్పి నివాళి అర్పించారు.



పార్టీజెండాకప్పి నివాళ్ల అర్పిస్తున్న బొంతురాంబాబు

నష్టపోయిన రైతాంగానికి పరిహారం చెల్లించాలి

తల్లాడ జనవరి 06 మనం న్యూస్:తల్లాడలోని స్థానిక సి.పి.ఐ.యంయఎల్ న్యూడెమోక్రసీ ఆఫీసులో శనివారం ఏ.ఐ.కె.ఎంఎస్ సమావేశం నిర్వహిం చటం జరిగిం ది. ఈ సమావేశంలో ఏ.ఐ.కె.ఎంఎస్ డివిజన్ కార్యదర్శిపాశం అప్పారావు మాట్లాడుతూ దేశ వ్యాప్తం గా ఈ సంవత్సరం రైతాంగం ప్రత్తిపంట వైపు మొగ్గుచూపారు. మన రాష్ట్రంలోనే సుమారు 47.72 లక్షల ఎకరాలలో ఖరీఫ్ లో ప్రత్తిని సాగుచేయటంజరిగిం ది. వీరంతా ఈ సంవత్సరం అధిక దిగుబడి సాధిస్తామని ఆశిస్తున్న తరుణంలో పంటకు గులాబీరంగు పురుగు వచ్చి రైతుల ఆశలు అడియాశలయ్యాయి. కనుక రైతాం గానికి తగిననష్టపరిహారం చెల్లిం చి వారిని ఆదుకోవాలని ఈ విషయమై తల్లాడ తహశీల్దారు మెమోరండం ఇవ్వడం జరిగిం ది. అలాగే ఖమ్మం మార్కెట్‌లో రైతులపట్ల కొనసాగుతున్న దోపిడీలకు వ్యతిరేకంగాఆం దోళనలు చేసినపుడు మార్కెట్‌లో రైతు సంఘాల, వ్యాపారవర్గాల ప్రతినిధులతో అధికారులు జే.సి సమక్షంలో జరిపిన చర్చల ఫలితంగా రైతుల డిమాం డ్లన్నిటిని అం గీకరచటం జరిగిం దన్నారు.కాని ఇవి అమలు జరగటం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని రైతులు చేపట్టిన డిమాం డ్లను అమలు జరిగేలా చూడాలనీ, లేకుం టే తాము ఆం దోళనలు జరపవలసి వస్తుం దని వారుప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఈ నెల 11న జరిగే జిల్లా కేం ద్రాలలో ప్రదర్శన, ధర్నాలలో రైతాం గం అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.కె లాల్‌మియా, బాబు, దేవా, రాఘవులు, వీర భద్రం, పుల్లయ్య, రత్న తదితరులు పాల్గొన్నారు.

69వ గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై పాఠశాలల ఉపాధ్యాయులతో సమీక్షా



మాట్లాడుతున్న డిజిఎం పర్సనల్ బిఆర్ దిక్షితులు

కొత్తగూడెం,జనవరి 06,మనం న్యూస్:కార్పోరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్త గూడెం ప్రకాశం స్టేడియంలో జనవరి 26వ తేదీన అత్యంత ఘనంగా నిర్వహిించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా సంస్థ చైర్మన్ అండ్ మేనేజిింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీధర్ పాల్గోంటారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధికి కొత్తగూడెం పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు చేసే కవాతు వందనం,మార్చ్‌ఫస్ట్,సాంస్కతిక కార్యక్రమాలు మొదలైన కార్యక్రమాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిజియం పర్సనల్ బిఆర్ దిక్షీతులు,పర్సనల్ మేనేజర్ ఎస్ రమేష్,వెల్ఫేర్ ఆఫీసర్ బేతిరాజు,ఆఫీస్ సూపరిడెంట్ ఎస్ లక్ష్మీనారాయణ,పిఎ కె వరప్రసాద రావు,పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

తెలంగాణ మాదిగ జేఏసి వైరా నియోజవర్గ ఇంచార్జ్‌గా మధు ఎంపిక

వైరా, జనవరి 06, మనం న్యూస్ : తెలంగాణ మాదిగ జేఏసి వైరా నియోజవర్గ ఇంచార్జ్‌గా పాపగంటి మధుని ఎన్నుకున్నట్లు ఆ సంఘ జిల్లా జిల్లా ప్రధానా కార్యదర్శి వేల్పుల మురళి తెలియజేశారు. మండల పరిధిలో గొల్లపూడి గ్రామంలో తెలంగాణ మాదిగ జేఏసి ముఖ్య కార్యకర్తల శనివారం సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్బంగా వేల్పుల మురళీ మాట్లాడుతూ ఎస్‌సి కార్పోరేషన్ చైర్మన్ పిడమర్తి రవి అదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వంపై ఎస్‌సి వర్గీకరణపై నిర్లక్షపు వైఖరీకి నిరసనగా సోమవరం నాడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఒక్కరోజు రిలే నిరహరదీక్షలు నిర్వహించాలని అదేశించినట్లు అయన తెలియజేశారని ఈ సమావేశంలో వైరా పట్టణ అధ్యక్షులు పూర్ణకంటి సైదుబాబు, మండలాధ్యక్షులు కన్నెగంటి రవి, ఆదూరి బాబు, మామిడాల నవీన్, రాయల నరేష్, వరికూటి వెంకయ్య, బెంజీ, కిశోర్, నాగరాజు పాల్గొన్నారు.

ఎస్.ఫ్.ఐ. ఫాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్సై వెంకటేశ్వర్లు

పినపాక జనవరి 06, మనం న్యూస్ : మండలంలోని ఏడూళ్ళబయ్యారం సేయిట్‌మేరి పాఠశాల నందు ఎస్.ఫ్.ఐ ఫాకెట్ క్యాలెండర్‌ను శనివారం రోజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా ఏడూళ్ళ బయ్యారం ఎస్.ఐ. వెంకటేశ్వర్లు, ఎస్.ఫ్.ఐ జిల్లా అధ్యక్షులు మడకం సతీష్, యూ.టి.ఫ్ మండల అధ్యక్షులు క్రిష్ణమూర్తి, గిరిజన సంఘం నాయకులు తోలెం చినమల్లయ్య హజరైయ్యారు. ఈ సందర్బంగా సేయిట్‌మేరి ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మీ యొక్క పాఠశాలలకు మంచి పేరు తీసుకురావలని, భవిష్యత్‌లో ఉన్నత సికరాలకు ఎదగాలని, అలాగే తోటి విద్యార్థులతో క్రమ శిక్షణలో మెలగాలని సమాజ సేవలలో ముందుండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఫ్.ఐ మండల కార్యదర్శి మునిగెల శివప్రశాంత్, సహాయ కార్యదర్శి కొప్పుల లక్ష్మణ్, మణుగూరు మండల కార్యదర్శి వంకాయల రాజు తదితరులు పాల్గొన్నారు.


జైళ్లశాఖ ఉత్పత్తుల విక్రయ కేంద్రం



మై నేషన్ జైళ్లను వారి ఉత్పత్తులను ప్రారంభిస్తున్న డిఎస్పీ

మునగాల, జనవరి 06 కెడిడి మనం న్యూస్ : మై నేషన్ జైళ్ల శాఖ వారి ఉత్పత్తుల కేంద్రాన్ని శనివారం నాడు మునగాల మండల కేంద్రంలో డిఎస్పి రమణారెడ్డి ప్రారంభించినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలోని ఆయా జైళ్లలో శిక్షణ అనుభవిస్తున్న ఖైదీలు తయారు చేసిన ఉత్పత్తులను రాష్ట్రవ్యాప్తంగా విక్రయకేంద్రాల ద్వారా అమ్మకాలు జరుపుతున్నామని ఖైదీలలో మానసికి పరివర్తన చెందటం కోసం ఆయా జైళ్ల శాఖ ఆధ్వర్యంలో చేతివృత్తులను ప్రోత్సాహించి ఉత్పత్తులను తయారు చేస్తున్నారన్నారు ఈ విక్రయ కేంద్రంలో ఫినాయిల్, బెడ్‌షీట్స్, సబ్బులు, ప్లాస్టిక్ వస్తువులు ఎల్ఇడి బల్బులు, నోట్‌బుక్స్, ఫ్లోర్‌క్లీనర్, డోర్ మ్యాక్స్,హ్యాండ్ వాచ్ తదితర వస్తువుల విక్రయకేంద్రాల ద్వారా అమ్మకాలు జరుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైళ్లశాఖ సూపర్‌డెంట్,డాక్టర్ పి శ్రీనివాస్, మునగాల సిఐ శివశంకర్‌గౌడ్,సూర్యాపేట సబ్‌జైల్ సూపర్‌డెంట్ జె మేమా,స్థానిక ఎస్ఐ నగేష్,నడిగూడెం ఎస్ఐ నారాయణరెడ్డి, శ్రీకాంత్, సిటిజన్ ఫ్లోరం మండల కన్వీనర్ పి రంగా, శశికాంత్, కోటయ్య, చెన్నయ్య, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో వైభవంగా కోటిదీపోత్సవ పూజలు



ప్రత్యేక అలంకరణలో ఉత్సవ మూర్తులు

హుజూర్‌నగర్, జనవరి6 మనంన్యూస్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయంలో శుక్రవారం రాత్రి ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా కోటిదీపోత్సవ పూజలు నిర్వహించారు. ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి మంత్రపుష్ప నీరాజనాలతో అర్చకులు భాస్కరాచార్యులు, శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటి దీపోత్సవంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ ముడుంబై రంగాచార్యులు, ఈఓ గుజ్జుల కొండారెడ్డి, ముడుంబై రామ కృష్ణామాచార్యులు, జగన్నాథచార్యులు, రామలక్ష్మణాచార్యులు, దామోదరాచార్యులు, నరసింహచార్యులు, ప్రసాదాచార్య, మోహనాచార్య, పట్టణ ప్రముఖులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.



కోటి దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు

నాంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నాంపల్లి సంజీవ



నాంపల్లి, జవనరి 6 మనం న్యూస్ : నాంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునిగా నాంపల్లి సంజీవను నియమించినందుకు సహకరించిన ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మునుగోడు నియోజక వర్గ ఇన్‌చార్జీ పాల్వాయి శ్రవంతి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎలిగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షులు నిమ్మల వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ నక్క చంద్రశేఖర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం

ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యురాలు

కోదాడ,జనవరి 06 మనంన్యూస్ : కోదాడ నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిదులు,నాయకులు,పార్టీలకు అతీతంగా బాగస్వామ్యం కావాలని కోదాడ శాసన సభ్యులు నలమాద పద్మావతిరెడ్డి పిలుపునిచ్చారు. కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామం పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా అంగన్ వాడీ పాఠశాల నూతన భవనం,గ్రామీణ పశువైద్య శాల ప్రారంభం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిదిగా పాల్గొన్ని ప్రారంభించారు.అనంతరం నూతన గ్రామీణ పశువైద్యశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె పాల్గొన్ని మాట్లాడుతూ నాబార్డ్ నిధుల నుండి 6 లక్షల 25 వేల రూపాయిలు మండల పరిషత్ నిధుల నుండి 3 లక్షల 75వేల రూపాయిలతో అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్మించినట్లు ఆమె తెలిపారు.గ్రామీణ వైద్యశాల నిర్మాణానికి ఉపాధి హామీ నిధుల నుండి 10లక్షల రూపాయిలతో నిర్మించాలని ఆమె తెలిపారు. కాపుగల్లు గ్రామ సర్పంచ్ యువకులు,తొండపు సతీష్ నాయకత్వంలో కాపుగల్లు గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని ఆమె తెలిపారు.గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తూ,ప్రజలతో మమేకమై ముందుకు వెళ్లుతున్న సర్పంచిని ఆమె అభినందించారు.అధికారుల వద్ద వినయంతో నడుచుకొని నిధులు రాబట్టి గ్రామాభివృద్ధికి కీలకపాత్ర పోషిస్తున్నారని ఆమె తెలిపారు. గ్రామపంచాయితీలో ఏ పార్టీకి చెందిన సర్పంచ్ ఉన్న ఆ గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే నిధుల నుండి కృషిచేస్తున్నట్లు ఆమె తెలిపారు.ముఖ్యంగా కాపుగల్లు గ్రామంలో గ్రామాభివృద్ధికి దాతలు ముందుకురావటం అభినందనీయమని తెలిపారు.గ్రామీణ పశువైద్యశాలకు 1600 గజాలు దానం చేసిన ముత్తవరపు కుటంబానికి ముఖ్యంగా వారి కుటుంబానికి చెందిన ముత్తవరపు సత్యనారాయణను ఆమె అభినందించారు.ఇలాంటి దాతలకు సమాజంలో పేరు,కీర్తి,ప్రతిష్టలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు.కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలవటం తన అదృష్టమని ఈ నియోజకవర్గంలో ప్రజలందరూ పార్టీలకు అతీతంగా పూర్తి సహాయ సహకారాలు అందించినట్లయితే అభివృద్ధి పనులలో నడిపిస్తారని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో లేదు.కాబట్టి గ్రామాలకు ఇంకా ఎంతో సేవ చేయాలనే ఆశ మిగిలి ఉందని ఆమె తెలిపారు.2019 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దీమావ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సతీష్,కోదాడ ఎంపిపి డేగరాణి,యంపిడిఓ ప్రేమ్‌కరుణ్‌రెడ్డి,సిపిడిఓ కృష్ణకుమారి,సూపర్‌వైజర్ ఉష,సూర్యాపేట జిల్లా గ్రామీణ పశుసంవర్ధక శాఖాధికారి వేణు మనోహర్‌రావు, టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేనిబాబు, ఎఇ లక్ష్మారెడ్డి,గ్రామ ఎంపిటీసీలు, వార్డు సభ్యులు, యర్రవరం మాజీ ఎంపిటీసీ వీరేపల్లి సుబ్బారావు, మండల కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి వేమూరి మధు,యర్రవర గ్రామశాఖ అధ్యక్షులు ఎస్‌కె లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

గట్టుప్పల మండలం తధ్యం : జగదీష్ రెడ్డి



గట్టుప్పల సాధన సమితి కన్వీనర్ ఇడెం కైలాసం

చండూరు, జనవరి 06, మనంన్యూస్ః తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం ఏర్పాటు చేసిన జిల్లాలు, మండలాల పునర్విభజనలో భాగంగా అన్ని రకాలుగ అర్హతలుండి చివరి క్షణంలో రద్దైన గట్టుప్పల మండలం తప్పకుండా ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానని మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శనివారం గ్రామంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్‌లతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల శంఖుస్థాపనకు విచ్చేసిన మంత్రి గత 452 రోజులు కొనసాగుతున్న గట్టుప్పల సాధన సమితి దీక్షల వద్దకు చేరుకొని వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో మొదటగా కావల్సింది ఆగిపోయిందని, ప్రభుత్వం మండలాల పునర్విభజన నిర్ణయం తీసుకోగానే మొట్టమొదట గట్టుప్పలనే ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం 12 మండలాల ప్రతిపాదించగా అందులో కేవలం గట్టుప్పల ఒక్కటే ఆగిపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికి తనను రెండు విషయాలు భాదిస్తున్నాయని ఒకటి గుండాల మండలం జనగాం జిల్లాలోకి వెళ్ళడం అయితే మరొకటి గట్టుప్పల మండలం ఏర్పాటు అని తెలిపారు. ప్రభుత్వం ప్రజల మనోభావాలకనుగునంగా పనిచేస్తుందని గట్టుప్పల ప్రజల ఆకాంక్షను సియం దృష్టికి తీసుకుపోయి సాధ్యమైనంత వరకు పరిష్కరించేదుకు చాయశక్తులా కృషి చేస్తానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో యంపిపి తోకల వెంకన్న, చండూరు, నారాయణపురం జెడ్‌పిటిసిలు అన్నెపర్తి సంతోషశేఖర్, బొల్ల శివశంకర్, మార్కెట్ కమిటి చైర్మన్, వైస్ చైర్మన్‌లు కరంటోతు జగ్రాం నాయక్, గుర్రం వెంకట్ రెడ్డి, మండల సాధన సమితి కన్వీనర్ ఇడెం కైలాసం, మాజీ జడ్‌పిటిసి నామని గోపాల్, వైస్ యంపిపి అవ్వారు శ్రీను, యంపిటిసి బండారు చంద్రయ్య, సర్పంచ్ నామని జగన్నాథం, కర్నాటి వెంకటేశం, రైతు సమన్వయసమితి మండల కన్వీనర్ బొమ్మరబోయిన వెంకన్న, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దగోని వెంకన్న, కళ్ళెం సురేందర్ రెడ్డి, కోడి వెంకన్న, చిలువేరు అంజనేయులు, రాఘవేందర్, దోర్నాల విష్ణు, అమరేందర్, తదితరులున్నారు.

ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి చేయాలి : ఎంఈఓ



నేరేడుచర్ల , జనవరి6 మనంన్యూస్ : విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి చేయాలని నేరేడుచర్ల మండల విద్యాధికారి ఎల్.వెంకన్న నాయక్ అన్నారు. శనివారం స్థానిక అంజలీ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో నిర్వహించిన స్వపరిపాలన దినత్సవం సందర్బంగా ముఖ్య అతిధిగా హజరైనారు. విద్యార్థులు విద్యాశాఖామంత్రిగా అపూర్వ, ఎమ్మెల్యే శ్రీరామ్, డీఈఓగా సాయినేహ, కలెక్టర్‌గా మల్లిక, జేసీగా గోకుల, ఎంఈఓ వినిత లు వ్యవహరించారు. తదనంతరం ఎంఈఓ చేతుల మీదుగా బహుమతులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి, డైరెక్టర్ క్రాంతికుమార్, ఉపాధ్యాయులు చారి, నవీన్, ఉపేందర్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి అన్ని విధాలా కృషి : ఎమ్మెల్యే



సబ్‌స్టేషన్ కోసం శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్



అడ్డగూడూరు జనవరి 06, మనంన్యూస్ : మండల కేంద్రంలోని మానాయికుంట,చిన పడిశాల గ్రామాలలో శనివారం రోఉన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ 33 బై 11 కెబిని ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మాట్లాడుతూ తుంగతుర్తి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రథమ లక్ష్యమని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం వచ్చినప్పటినుండి రైతుల రుణ మాఫీతో పాటు,వ్యవసాయ రైతులకు 24 గంటల విద్యుత్ అందిసున్నామని అన్నారు.దేశంలోనే మొట్టమొదటి ప్రభుత్వం అని ఏ రాష్ట్రంలో చేపట్టటని విధంగా 24 గంటల విద్యుత్ తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత బీద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారు.అడ్డగూడూరు మండలాన్ని అన్ని విధాలుగా అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని హామినిచ్చారు.తెలంగాణ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి షాదిముభారక్, కళ్యాణక్ష్మి, మిషన్‌భగీరథ, కుర్మ సంఘం గొర్రెల పంపిణీ చేశామని అన్నారు.అలాగే చిన పడిశాల గ్రామంలో ఎస్సీ కమ్యూనిటి హాల్ కోసం రూ.5 లక్షలు,బిసి కమ్యూనిటి హాల్‌కోసం రూ.5 లక్షలు మంజూరు చేశారు.ఒకప్పటిలో మానాయికుంట,చిన పడిశాల గ్రామాలలో సరిగ్గా విధ్యుత్ సౌకర్యాలు ఉండేవి కావని ఇప్పుడు ఏకంగా ఈ రెండు గ్రామాలకు 33బై11కెబి సబ్‌స్టేషన్‌ను నిర్మిస్తున్నమని అన్నారు.ఈ కార్యక్రమంలో మోత్కూర్ వ్యవసాయ కమిటి చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్,జెడ్‌పిటిసి చింతల వరలక్ష్మీ,యంపిపి ఓర్సు లక్ష్మీపరుషోత్తం,కరెంట్ ఎస్ఇ పి వెంకన్న,డిఇ బి దుర్గావావు,ఏడి రవిందర్‌రెడ్డి,రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల రామక్రిష్ణరెడ్డి, అడ్డగూడూరు తహసీల్థార్ జ్యోతి,టి మేఘారెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్ అడ్డగూడూరు చిత్తలూరి హనుమంతారావు, సర్పంచ్‌లు కడారి సైదులు, మంగిల్‌పల్లి లక్ష్మీ,టిఆరెస్ మండల అధ్యక్షులు పొన్నాల వెంకటేశ్వర్లు, యంపిటిసి పూలపెల్లి జనార్థన్‌రెడ్డి, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, అడ్డగూడూరు మండల మైనార్టీ సెల అధ్యక్షులు జానీ,తుప్పతి క్రిష్ణమూర్తి,పూజారి సైదులు, బాలెంల పరుమశరాములు,పనికెర సూర్యకుమార్,వివిధ గ్రామాల ప్రజలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

జాబ్‌మేళలను సద్వినియోగం చేసుకోవాలి

ఎంజియు విసి అల్తాఫ్ హుస్సేన్



జాబ్‌మేళలో నిరుద్యోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి

నల్లగొండ టౌన్, జవనరి 6 మనం న్యూస్ : నిరుద్యోగులు జాబ్‌మేళలను సద్వినియోగం చేసుకోవాలని మహాత్మాగాంధీ యూనివర్సిటీ విసి అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. టాటా స్ట్రైవ్ స్కిల్ డవలప్ మెంట్ సెంటర్ సహకారంతో కోమటిరెడ్డి ప్రతీక్ పౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి బాలుర జూనియర్ కళావాలలో జాబ్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌండేషన్ అధ్వర్యంలో నాల్గవ సారి జాబ్ మేళాను నిర్వహించడం అభినందనీయమన్నారు. పౌండేషన్ ద్వారా యువతకు, విద్యార్థులకు, పేద రైతులకు చేయూత ఇవ్వడం హర్షనీయమన్నారు. జాబ్‌లో సెలక్టు అయిన వారు తమ సృజనాత్మకతను ఇంకా పై స్థాయికి వెళ్లాలని కోరారు. ఎమ్మెల్యే, ప్రతీక్ పౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ జాబ్ మేళాలో 600 మంది పాల్గొనగా 220 మంది సెలక్టు కావడం హర్షనీయమన్నారు. సెలక్టు అయిన వారికి సోమవారం నల్లగొండ నుండి హైద్రాబాద్‌కు బస్సులో పంపడం జరుగుతుందన్నారు. ఆ పౌండేషన్ సిఈఓ ఎంవి గోనారెడ్డి మాట్లాడుతూ ప్రతీక్ పౌండేషన్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. నిరుద్యోగులు జాబ్ మేళలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ హనుమంతరావు, టాటా స్ట్రైవ్ ప్రతినిధులు సందీప్, నరేష్, ప్రతీక్‌రెడ్డి బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర కుమార్, ఓకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి, లెక్చరర్స్ ఇస్మాయిల్, యాదగిరి, అనుసారి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు

- ప్రధాన కూడళ్ళలలో ట్రాఫిక్ సమస్యను నియంత్రిస్తాం
- మద్యం సేవించి వాహనాలను నడపరాదు
- ట్రాఫిక్ ఎస్సై డి.వెంకటేశ్వర్లు

హుజూర్‌నగర్, జనవరి6 మనంన్యూస్ : ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబద్దనను పాటించాలని, నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హుజూర్‌నగర్ ట్రాఫిక్ ఎస్సైగా బాద్యతలు చేపట్టిన డి.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మనం న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన కూడళ్ళు పొట్టిశ్రీరాములు సెంటర్, లింగగిరి రోడ్డు, శాంతిస్థూపం, ఇందిరాచౌరస్తా, మిర్యాలగూడ రోడ్డు, కోదాడ రోడ్డులలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని దీనిని తీర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధాన కూడలిలలో సిబ్బందిని నియమించి ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నామన్నారు. రహదారులపై వాహనాలు, ఆటోలు, తోపుడు బండ్లు నిలపరాదని, వ్యాపారులు తమ షాపుల ముందు ఎక్కువ సేపు వాహనాలను నిలుపుదల లేకుండా చూసుకోవాలన్నారు. లైసెన్స్ లేకుండా, మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవ న్నారు. ఆటోలలో పరిధికి మించి ప్రయాణీకు లను ఎక్కించడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని పరిధి దాటితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ట్రాఫిక్ ఎస్సై డి.వెంకటేశ్వర్లు

ప్రభుత్వ విద్యావ్యవస్థను పటిష్ట పర్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి కల్వగిరి యశోద

చివ్వెంల, జనవరి 6, మనంన్యూస్ః పాఠశాలల యాజమాన్య కమిటి చైర్మన్, సభ్యులు పంచాయితీరాజ్ వ్యవస్థలోని వార్డులు, ప్రధానోపాధ్యాయులు ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల ఎంపిపి కల్వగిరి యశోధ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యావ్యవస్థను పటిష్టపర్చడంలో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీల సభ్యులు, ప్రజాప్రతినిధులు జాగ్రతలు వ్యవహరించి కనీస మౌలికవసతులు, సౌకర్యాలు కల్పించడంలో పూర్తి బాధ్యతగా ఉండాలని తెలిపారు. ఎంఈవో కట్ట యల్లారెడ్డి మాట్లాడుతూ సర్వశిక్ష అభియాన్ తెలంగాణ ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేస్తున్న ఫలితంగా పాఠశాలలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ప్రభుత్వం విడుదల చేసే ఉచిత దస్తువులు, పాఠ్యపుస్తకాలు, వారికి మూడు గుడ్లు, సన్నబియ్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలుచేయడంతో శ్రద్ధ వహించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఎంఈవో కట్ట యల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యాహక్కు చట్టం 2009 స్వేచ్ఛ పాఠశాలలు, పాఠశాల యాజమాన్యాల కమిటీ ఎన్నికల నిర్వహణ, విధుల నిర్వహణ సమావేశాలు, మధ్యాహ్న భోజనం, ఆరోగ్యపు అలవాట్లు తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమావేశంలో మండల కో-ఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమృతారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీకుళ్ల సాయిరెడ్డి, ఎ.వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, విష్ణుకుమార్, వెంకట్‌రెడ్డి, చైర్‌పర్సన్‌లు, సభ్యులు, వార్డుసభ్యులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంతూరు సబ్బు వారి ముగ్గుల పోటీలు



మహిళలు ముగ్గులు వేస్తున్న దృశ్యం

మునగాల,జనవరి 06 మనం న్యూస్ : ఇప్రో కంపెనీ వారి సబ్బుల (సంతూరు)ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్బంగా మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణంలో ముగ్గుల పోటీల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పోటీలలో 83 మంది మహిళలు పాల్గొనగా అందులో ముగ్గురు మహిళలకు విజేతలుగా ప్రకటించారు.13 మందికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమాలకి గడ్డం లత, సునందన,పర్యవేక్షకులుగా వ్యవహరించారు. ఇ ప్రో కంపెనీ జెఎస్‌ఓ నరేందర్, డీలర్స్ శివశంకర్, డి రాజేశ్,నల్లపాటి నాగేశ్వ రరావు గడ్డం అంజయ్య, శ్రీను, బాబురావు, రాజు, సతీష్, అనిల్ పాల్గొన్నారు.

అపోలో ఆసరా సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతులు



ఆసరా పౌండేషన్ కరపత్రాన్ని విడుదల చేస్తున్న తహసీల్దార్ హుస్సేన్

నాంపల్లి, జవనరి 6 మనం న్యూస్ : ఆపోలో ఆసరా పౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత విద్య, వసతి సౌకర్యంతో మూడు నెలల శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపే కరపత్రాన్ని నాంపల్లి తహసీల్దార్ ఇంద్రవెల్లి హుస్సేన్ విడుదల చేశారు. శనివారం నాంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో కరపత్రం విడుదల సందర్భంగా తహసీల్దార్ హుస్సేన్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని ఉపయోగించి లబ్ది పొందాలని కోరారు. ఈ శిక్షణలో జనరల్ అసిస్టెంట్, ఓంహెల్త్ డెంట్ అసిస్టెంట్, మెడికల్ టెక్నిషియన్ కోర్సుల్లో మూడు నెలలు ఉచిత శిక్షణ అందిస్తామని ప్రచార కర్త కాసిమల్ల అనిల్‌కుమార్ తెలిపారు. షెడ్యూల కులాల వారు, ఎస్సీ, బిసీఎ వారు పేర్లు నమోదు చేసుటకు 7702324476 ఫోన్ నెంబర్‌ను సంప్రదించగలరన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువ కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు గురుపాదం, సిహెచ్ గిరిబాబు, శ్రీను, శ్రీకాంత్, యాదగిరి, బాలస్వామి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సిండికేట్‌బ్యాంక్‌లో 500 పోస్టులు

జాబ్ పాయింట్

సిండికేట్‌బ్యాంక్‌లో 500 పోస్టులు

సిండికేట్ బ్యాంక్.. దేశవ్యాప్తంగా ఉన్న తన బ్రాంచ్‌ల్లో 500 ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. ఎంపికైనవారికి బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ విభాగంలో ఏడాది పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సులో శిక్షణ ఇచ్చి జూనియర్ మేనేజ్‌మెంట్ గ్రేడ్/స్కేల్-1 హోదాల్లో పీవోగా నియామకం కల్పిస్తారు.

- **పోస్టు - ఖాళీలు:** పీవో - 500 (అన్‌రిజర్వ్‌డ్ - 252, ఓబీసీ - 135, ఎస్సీ - 75, ఎస్టీ - 38)
- **అర్హతలు:** కనీసం 60 శాతం మార్కులు/తత్సమాన గ్రేడ్‌తో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు 55 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది.
- **వయసు:** 2017 అక్టోబర్ 1 నాటికి 20 -28 ఏళ్లలోపు ఉండాలి. రిజర్వేషన్ ఉన్న అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్ట్, మౌఖిక పరీక్ష, బృంద చర్చ ఆధారంగా ఎంపిక ఉంటుంది.
- **పరీక్ష విధానం:** ఆన్‌లైన్‌లో నిర్వహించే పరీక్ష రెండు విధాలుగా ఉంటుంది. ఒకటి ఆబ్జెక్టివ్ టెస్ట్, మరొకటి డిస్క్రిప్టివ్ టెస్ట్. ఆబ్జెక్టివ్ టెస్ట్‌లో భాగంగా రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ లాంగ్వేజ్, జనరల్ అవేర్‌నెస్ అనే నాలుగు సెక్షన్లు ఉంటాయి. ప్రతి సెక్షన్ నుంచి 50 ప్రశ్నల చొప్పున మొత్తం 200 మార్కులకు 200 ప్రశ్నలు ఇస్తారు. తప్పుగా గుర్తించిన ప్రశ్నలకు నెగెటివ్ మార్కులు కూడా ఉంటాయి. రెండు గంటల వ్యవధిలో పరీక్ష రాయాలి. డిస్క్రిప్టివ్ టెస్ట్‌లో భాగంగా ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి రెండు ప్రశ్నలు 50 మార్కులకు ఇస్తారు. దీన్ని అర్హత పరీక్షగా మాత్రమే పరిగణిస్తారు. దీనికి కేటాయించిన సమయం 30 నిమిషాలు. ఆబ్జెక్టివ్ టెస్ట్‌లో నిర్దేశిత మార్కులతో ఉత్తీర్ణులైనవారిని మౌఖిక పరీక్ష, బృంద చర్చకు ఎంపిక చేస్తారు. ఆబ్జెక్టివ్ టెస్ట్, మౌఖిక పరీక్ష, బృంద చర్చల్లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.
- **రెండు తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** చీరాల, చిత్తూరు, ఏలూరు, గుంటూరు, కడప, కాకినాడ, రాజమండ్రి, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
- **దరఖాస్తు రుసుం:** ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు రూ.100, మిగిలిన అభ్యర్థులకు రూ.600
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 17, 2018
- **వెబ్‌సైట్:** www.syndicatebank.in



టీఎస్ ట్రాన్స్‌కోలో 1604 పోస్టులు

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ (టీఎస్ ట్రాన్స్‌కో) 1604 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టులు - ఖాళీలు:** జూనియర్ లైన్‌మ్యాన్ (జేఎల్ఎం) - 1100, సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) -174, అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) - 330 (ఎలక్ట్రికల్-250, సివిల్ - 49, టెలికాం - 31)
- **వేతన శ్రేణి:** జేఎల్ఎం - రూ.15,585-రూ.25,200; సబ్ ఇంజనీర్/ఎలక్ట్రికల్ - రూ.20,535-రూ.41,155; ఏఈ-రూ.41,155-రూ.63,600.
- **అర్హతలు:** జేఎల్ఎం: పదో తరగతి/తత్సమానంతోపాటు ఎలక్ట్రికల్/వైర్‌మ్యాన్ ట్రేడ్‌లో ఐటీఐ లేదా ఎలక్ట్రికల్ ట్రేడ్‌లో రెండేళ్ల ఇంటర్మీడియెట్ ఒకేషనల్ కోర్స్ ఉత్తీర్ణత.
- **సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్):** ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ/డిప్లొమా/తత్సమానం
- **ఏఈ:** సంబంధిత విభాగాలను బట్టి ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/సివిల్/టెలికమ్యూనికేషన్/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీ/ఏఎంఐఈ ఎగ్జామినేషన్‌లో సెక్షన్ 'ఎ', సెక్షన్ 'బి' ఉత్తీర్ణత లేదా తత్సమానం.
- **వయసు:** జేఎల్ఎంకు 18-35 ఏళ్లలోపు; సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), ఏఈ పోస్టులకు 18-44 ఏళ్లలోపు ఉండాలి. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు నిబంధనల మేరకు గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక:** రాత పరీక్ష ఆధారంగా ఉంటుంది. జేఎల్ఎం, సబ్ ఇంజనీర్ పోస్టులకు 80 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నపత్రంలో రెండు సెక్షన్లు ఎ, బి ఉంటాయి. సెక్షన్ 'ఎ'లో 65 ప్రశ్నలు ఇస్తారు, ఇందులో జేఎల్ఎంకు ఐటీఐ, సబ్ ఇంజనీర్‌కు డిప్లొమా ట్రేడ్ నుంచి ప్రశ్నలు ఉంటాయి. సెక్షన్ -బిలో జనరల్ అవేర్‌నెస్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ రెండు పోస్టులకూ ఉమ్మడిగా ఉంటుంది. ఇందులో 15 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన సమాధానానికి 1 మార్కు ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండు గంటలు.
- ఏఈ పోస్టులకు రాతపరీక్ష 100 మార్కులకు ఆబ్జెక్టివ్ విధానంలో మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలతో నిర్వహిస్తారు. ఇందులోనూ రెండు సెక్షన్లు ఉంటాయి. సెక్షన్ 'ఎ'లో సంబంధిత విభాగం నుంచి 80 ప్రశ్నలు, సెక్షన్-బిలో జనరల్ అవేర్‌నెస్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ నుంచి 20 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన సమాధానానికి ఒక మార్కు ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండు గంటలు.
- **గమనిక:** జేఎల్ఎం పోస్టుల అభ్యర్థులకు పోల్/టవర్ క్లైంబింగ్ నిర్వహిస్తారు. ఇందులో ఉత్తీర్ణులైతేనే ఉద్యోగానికి ఎంపిక చేస్తారు.
- **దరఖాస్తు రుసుం:** రూ.220 (అప్లికేషన్ ప్రాసెసింగ్ ఫీజు రూ.100 + ఎగ్జామినేషన్ ఫీజు - రూ.120); ఎస్సీ/ఎస్టీ/బీసీ/దివ్యాంగులకు ఎగ్జామినేషన్ ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **జేఎల్ఎం పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ:** జనవరి 20, 2018
- **సబ్ ఇంజనీర్ పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ:** ఫిబ్రవరి 5, 2018
- **ఏఈ పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ:** ఫిబ్రవరి 16, 2018
- **వెబ్‌సైట్:** tstransco.cgg.gov.in

ఎయిమ్స్‌లో సీనియర్ రీసెర్చ్ ఫెలో

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్).. సీనియర్ రీసెర్చ్ ఫెలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **పోస్టు:** సీనియర్ రీసెర్చ్ ఫెలో (ఎస్ఆర్ఎఫ్)
- **వ్యవధి:** నవంబర్ 2020 వరకు
- **వేతనం:** నెలకు 28,000తోపాటు 24 శాతం హెచ్ఆర్ఏ
- **అర్హత:** ఎంఎస్సీ (లైఫ్ సైన్సెస్), నెట్/గేట్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల పరిశోధన అనుభవం. మాలిక్యులర్ బయాలజీ, మైక్రోఆర్ఎన్ఏ ప్రొఫైలింగ్ తదితర అంశాల్లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 17, 2018
- **వెబ్‌సైట్:** www.aiims.edu

సీఐఎస్ఎఫ్‌లో 118 పోస్టులు

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) .. స్పోర్ట్స్ కోటాలో 118 పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

పోస్టులు - ఖాళీలు - అర్హతలు

1. **అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎగ్జిక్యూటివ్):** 31 పోస్టులు
- **అర్హత:** బ్యాచిలర్ డిగ్రీ
- **వయోపరిమితి:** 20-25 ఏళ్లు మించరాదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు మినహాయింపు ఉంటుంది.
- **శారీరక ప్రమాణాలు:** పురుష అభ్యర్థులు ఎత్తు 170 సెం.మీ, ఛాతీ - 80-85, మహిళలు 157 సెం.మీ ఎత్తు ఉండాలి.

2. **హెడ్ కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ):** 87 పోస్టులు
- **అర్హత:** 10+2 ఉత్తీర్ణత లేదా తత్సమానం.
- **వయోపరిమితి:** 23 ఏళ్లు మించరాదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు మినహాయింపు ఉంటుంది.
- **శారీరక ప్రమాణాలు:** పురుష అభ్యర్థులు ఎత్తు 167 సెం.మీ, ఛాతీ - 81-86, మహిళలు 153 సెం.మీ ఎత్తు ఉండాలి.
- **వైద్య ప్రమాణాలు:** రెండు పోస్టులకు అభ్యర్థులు ఎలాంటి దృష్టి దోషం లేకుండా ఉండాలి.

విభాగాలు - ఖాళీలు

1. **అథ్లెటిక్స్ (మెన్):** 10 పోస్టులు
2. **అథ్లెటిక్స్ (ఉమెన్):** 10 పోస్టులు
3. **బాక్సింగ్ (మెన్):** 4 పోస్టులు
4. **బాక్సింగ్ (ఉమెన్):** 5 పోస్టులు
5. **బాస్కెట్‌బాల్ (మెన్):** 10 పోస్టులు
6. **ఫుట్‌బాల్ (మెన్):** 10 పోస్టులు
7. **జిమ్నాస్టిక్స్ (మెన్):** 3 పోస్టులు
8. **హాకీ (మెన్):** 6 పోస్టులు
9. **జూడో (మెన్):** 5 పోస్టులు
10. **జూడో (ఉమెన్):** 5 పోస్టులు
11. **షూటింగ్ (మెన్):** 10 పోస్టులు
12. **షూటింగ్ (ఉమెన్):** 6 పోస్టులు
13. **స్విమ్మింగ్ (మెన్):** 8 పోస్టులు
14. **వాలీబాల్ (మెన్):** 10 పోస్టులు
15. **రెజ్లింగ్ (మెన్):** 6 పోస్టులు
16. **వెయిట్ లిఫ్టింగ్ (మెన్):** 5 పోస్టులు
17. **వెయిట్‌లిఫ్టింగ్ (ఉమెన్):** 5 పోస్టులు

- **ఎంపిక:** సంబంధిత క్రీడా ఈవెంట్‌లో ట్రైల్ టెస్ట్, ప్రొఫిషియెన్సీ టెస్ట్, ఫైనల్ సెలెక్షన్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు రుసుం:** రూ.100. ఎస్సీ, ఎస్టీలకు, ఎక్స్‌సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** నిర్దేశిత విధానంలో పూర్తి చేసిన దరఖాస్తులను, సర్టిఫికెట్లను నోటిఫికేషన్‌లో సూచించిన చిరునామాలకు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 25, 2018
- **వెబ్‌సైట్:** http://www.davp.nic.in/

యూపీఎస్సీలో వివిధ పోస్టులు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ).. కాంట్రాక్ట్, తాత్కాలిక పద్ధతిలో అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్, అసిస్టెంట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్, అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు - ఖాళీలు:

1. **అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్:** 4 పోస్టులు
2. **అసిస్టెంట్ డైరెక్టర్:** 3 పోస్టులు
3. **డిప్యూటీ డైరెక్టర్:** 1 పోస్టు
4. **అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్):** 1 పోస్టు

- **వయోపరిమితి:** అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్‌కు 40 ఏళ్లు, అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులకు 35 ఏళ్లు, డిప్యూటీ డైరెక్టర్‌కు 43 ఏళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులకు 55 ఏళ్లు మించరాదు.
- **అర్హతలు:** అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్‌కు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి లా డిగ్రీలో ఉత్తీర్ణులై ఉండాలి లేదా తత్సమానం. అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులకు డిగ్రీలో హిందీ ఒక సబ్జెక్టుగా లేదా హిందీ మీడియంలో చదివుండాలి. హిందీ స్టెనోగ్రఫీలో ఏడాది డిప్లొమా చేసి ఉండాలి. డిప్యూటీ డైరెక్టర్ పోస్టుకు బీటెక్ లేదా బీఈ ఉత్తీర్ణత లేదా తత్సమానం. అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్) పోస్టుకు బీఈ/బీటెక్‌తోపాటు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు రుసుం:** రూ.25 ఎస్‌బీఐ బ్రాంచ్‌లో క్రెడిట్ కార్డ్/డెబిట్ కార్డ్/ఆన్‌లైన్ విధానం/నగదు చెల్లించాలి. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులు/మహిళలకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 11, 2018
- **వెబ్‌సైట్:** www.upsc.gov.in

ఎన్ఐటీ - పాట్నాలో టీచింగ్ పోస్టులు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) - పాట్నా.. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.


- అసిస్టెంట్ ప్రొఫెసర్/అసోసియేట్ ప్రొఫెసర్/ప్రొఫెసర్
- **మొత్తం ఖాళీలు:** 122
- **ఖాళీలున్న విభాగాలు:** సివిల్ ఇంజనీరింగ్/కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్/ఆర్కిటెక్చర్.
- **అర్హత:** సంబంధిత విభాగంలో పీహెచ్‌డీతోపాటు పరిశోధన, బోధన రంగంలో అనుభవం ఉండాలి.

వేతన శ్రేణి:

- **అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్):** రూ.15,600- రూ.39,100, గ్రేడ్ పే- 6000
- **అసిస్టెంట్ ప్రొఫెసర్:** రూ.15,600-రూ.39,100, గ్రేడ్ పే- 8000
- **అసోసియేట్ ప్రొఫెసర్:** రూ.37,400-రూ.67,000, గ్రేడ్ పే-9500
- ప్రొఫెసర్: రూ.37,400-రూ.67,000, గ్రేడ్ పే-10500
- ప్రొఫెసర్ (హెచ్ఏజీ): రూ.67,000 - రూ.79,000
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు హార్డ్ కాపీకి ఇతర ధ్రువపత్రాల జత చేసి ద డైరెక్టర్, ఎన్ఐటీ పాట్నా, అశోక్ రాజపాత్, పాట్నా-800005కు స్పీడ్/రిజిస్టర్డ్ పోస్టులో పంపాలి.
- **దరఖాస్తు రుసుం:** రూ.600, ఎస్సీ, ఎస్టీలకు రూ.300
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 22, 2018
- **హార్డ్ కాపీలను పంపడానికి చివరి తేదీ:** జనవరి 31, 2018
- **వెబ్‌సైట్:** www.nitp.ac.in

నిమ్‌హాన్స్‌లో డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్.. డ్యూటీ మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.



- **డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు:** 4
- **అర్హత:** ఎంబీబీఎస్ ఉత్తీర్ణత.
- **వయోపరిమితి:** 40 ఏళ్లు మించరాదు.
- **వేతన శ్రేణి:** నెలకు 60,000
- **ఫీజు:** ఎస్సీ, ఎస్టీలకు రూ.250, ఇతరులకు 500
- **దరఖాస్తు విధానం:** నిర్దేశిత విధానంలో పూర్తిచేసిన దరఖాస్తును, సర్టిఫికెట్లను 'ది రిజిస్ట్రార్, ఎన్ఐఎంహెచ్ఏఎన్ఎస్, పీబీనంబర్ 2900, హోసూర్ రోడ్, బెంగళూరు-560029, ఇండియా' కు పంపాలి. ■ **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 20, 2018
- **వెబ్‌సైట్:** www.nimhans.ac.in

ఎస్‌బీఐలో 50 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు


స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ).. 50 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- డిప్యూటీ మేనేజర్/మేనేజర్ (ఇంటర్నల్ ఆడిట్)
- **అర్హత:** సీఏ/సీఐఎస్ఏ ఉత్తీర్ణత. ఏదైనా బ్యాంకులో కనీసం రెండేళ్ల పని అనుభవంతోపాటు కంప్యూటర్ నైపుణ్యాలు ఉండాలి.
- **వయసు:** 35 ఏళ్లకు మించకూడదు.
- **ఎంపిక:** రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **రాత పరీక్ష తేదీ:** ఫిబ్రవరి 25, 2018
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ఫీజు:** 600
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 28, 2017
- **వెబ్‌సైట్:** www.sbi.co.in

ఈసీజీసీలో 32 పీవో పోస్టులు

ఎక్స్‌పోర్ట్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీజీసీ) ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో)**
- **మొత్తం పోస్టులు:** 32
- **విభాగాల వారీ ఖాళీలు:** అకౌంట్స్-5, లీగల్-5, కంపెనీ సెక్రటరీ 1, యాక్చుయరీ-2, ఐటీ-2, ఎకనామిక్స్-2, కామర్స్-3, జనరలిస్ట్- 12.
- **అర్హత:** బీఈ/బీటెక్/ఎంసీఏ/ఎంఏ/సీఏ/ఐసీడబ్ల్యూఏ/ఏసీఎస్/ఎల్ఎల్‌బీ/ఎల్ఎల్ఎం ఉత్తీర్ణత.
- **వయసు:** 30 ఏళ్లకు మించకూడదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల సడలింపు ఉంటుంది.
- **వేతన శ్రేణి:** రూ.32,795 - రూ.55335
- **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు ఫీజు:** రూ.600
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 15, 2018
- **ఆన్‌లైన్ పరీక్ష:** ఫిబ్రవరి 2018
- **వెబ్‌సైట్:** www.ecgc.in



ఎన్ఐటీ సూరత్‌లో టీచింగ్ పోస్టులు

సర్దార్ వల్లభాయ్‌పటేల్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) - సూరత్.. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టులు:** 19
- **విభాగాలు:** మెకానికల్ ఇంజనీరింగ్/కంప్యూటర్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్/కెమికల్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్/అప్లైడ్ ఫిజిక్స్/అప్లైడ్ మ్యాథమెటిక్స్ అండ్ హ్యూమానిటీస్.
- **అర్హత:** సంబంధిత విభాగంలో పీహెచ్‌డీతోపాటు పరిశోధన, బోధన రంగంలో అనుభవం ఉండాలి.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని పూర్తిచేసి దానికి ఇతర సర్టిఫికెట్ల నకళ్లను జత చేసి 'ద రిజిస్ట్రార్, సర్దార్ వల్లభాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సూరత్-395007, గుజరాత్'కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** ఫిబ్రవరి 16, 2018
- **వెబ్‌సైట్:** http://www.svnit.ac.in/

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలో 125 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ వివిధ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అసిస్టెంట్ ప్రొఫెసర్

- మొత్తం పోస్టుల సంఖ్య: 125
- **అర్హత:** పీజీ, పీహెచ్‌డీతోపాటు నెట్/స్లెట్/సెట్‌లో ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత ప్రింటవుట్ తీసుకుని ఇతర ధ్రువపత్రాలు జత చేసి 'రిజిస్ట్రార్, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి-517502' కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** ఫిబ్రవరి 2, 2018
- **వెబ్‌సైట్:** https://www.svuniversity.edu.in/

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులు

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్.. గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

గెస్ట్ ఫ్యాకల్టీ - 07


- **అర్హత:** ఎంబీఏ/పీహెచ్‌డీతోపాటు సంబంధిత రంగంలో పదేళ్ల అనుభవం ఉండాలి. ■ **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** పూర్తి వివరాలతో కూడిన సీవీకి ఇతర ధ్రువపత్రాలు జత చేసి పోస్టులో 'స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, డాక్టర్ సీఆర్ రావు రోడ్, సెంట్రల్ యూనివర్సిటీ పోస్ట్, హైదరాబాద్-500046'కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 15, 2018
- **వెబ్‌సైట్:** https://www.uohyd.ac.in/

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్

అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వివిధ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అసిస్టెంట్ ప్రొఫెసర్

- **విభాగాలు:** ఆంధ్ర భారతి (తెలుగు) - 3, కామర్స్ -2, ఎకనామిక్స్ -7, ఇంగ్లిష్ -కంపేరిటివ్ లిటరేచర్-4, హిస్టరీ-2, లా-2, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్-2, మేనేజ్‌మెంట్-1, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ -7, రూరల్ డెవలప్‌మెంట్ అండ్ సోషల్ వర్క్ -5, సోషియాలజీ - 4, బయోకెమిస్ట్రీ - 2, బోటనీ- 3, కెమిస్ట్రీ-2, కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ - 1, జాగ్రఫీ - 3, ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ యూఎస్ఐసీ - 5, మ్యాథమెటిక్స్ - 6, మైక్రోబయాలజీ -4, ఫార్మసీ - 1, ఫిజిక్స్-1, పాలిమర్ సైన్స్ అండ్ టెక్నాలజీ - 5, స్టాటిస్టిక్స్-3, జువాలజీ-3, సివిల్ ఇంజనీరింగ్ -1, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్-1, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ -1, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్-1, మెకానికల్ ఇంజనీరింగ్-1
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో పీజీతోపాటు పీహెచ్‌డీ నెట్/స్లెట్/సెట్‌లో ఉత్తీర్ణత.
- **ఎంపిక:** ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు, హార్డ్ కాపీకి ఇతర ధ్రువపత్రాలు జత చేసి పోస్టులో 'ద రిజిస్ట్రార్, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, అనంతపురం-515003'కు పంపాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 26, 2018
- **హార్డ్ కాపీలను పంపడానికి చివరి తేదీ:** జనవరి 31, 2018
- **వెబ్‌సైట్:** www.skuniversity.ac.in



సీనియర్ జర్నలిస్టు గోపు ప్రతాప్‌రెడ్డి మృతికి సంతాపం



గోపు ప్రతాప్‌రెడ్డికి సంతాపం తెలుపుతున్న జర్నలిస్టులు

భానుపురి, జనవరి 6, మనంన్యూస్ః సీనియర్ జర్నలిస్టు గోపు ప్రతాప్‌రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం హైదరాబాద్‌లో మృతిచెందారు. ఆయన మృతిపట్ల శనివారం జిల్లాకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సంతాపం తెలిపారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం టియుడబ్ల్యుజె 143 జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్యయాదవ్ మాట్లాడుతూ ప్రతాప్‌రెడ్డి పత్రిక రంగానికి ఎనిలేని కృషిచేశారని కొనియాడారు. సంతాపం తెలిపిన వారిలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గునగంటి వెంకటేశ్వర్లు, బొజ్జ ఎడ్వర్డ్, ఎస్‌కె. జహంగీర్, రాపర్తి మహేష్, ఊట్కూరి రవీందర్, ఎండి, పాషా, పెద్దింటి శ్యామ్ సుందర్‌రెడ్డి, కొండా శ్రీనివాసరావు, గునగంటి సురేష్, సోమపంగు వెంకన్న, బరిగెల మధు, వల్దాస్ ప్రవీన్, రాజు, మాడూరి బ్రహ్మచారి, యాకయ్య, భిక్షంరూథర్, బొక్క వీరారెడ్డి, కనుకు రవి, సైదులు, రవి, శ్రీనివాస్, భిక్షపతి, వేణు తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన గుడిపాటి

తుంగతుర్తి, జనవరి 6, మనంన్యూస్ః మండలపరిధిలోని గానుగుబండ గ్రామానికి చెందిన పోలేపాక నర్సమ్మ(55) అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. ఆమె మృతిదేహాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గుడిపాటి నర్సయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు.

24గంటల విద్యుత్ రద్దుచేయాలి

తుంగతుర్తి, జనవరి 6, మనంన్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 24గంటల విద్యుత్‌ను వెంటనే రద్దుచేయాలని వైఎస్సార్‌సిపి జిల్లా నాయకులు తుమ్మ రామస్వామి అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి క్రమం తప్పకుండా 12గంటల విద్యుత్ సరఫరా చేస్తే సరిపోతుందన్నారు. 24గంటల విద్యుత్‌తో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. ఆటోమెటిక్ స్టార్టర్లతో నిత్యం బోర్లు పోస్తే భూగర్భజలాలు ఇంకిపోయి కరువు సంబవిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు కొంపెల్లి శ్రీనివాస్, సంద రవి, గులాం సందాని, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం హామీల అమల్లో విఫలం

నాగారం, జనవరి 6, మనంన్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందని టీమాస్ మండల కన్వీనర్ కడియం కుమార్ అన్నారు. శనివారం మండలపరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో టీమాస్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించి మాట్లాడుతూ గ్రామంలో 170 మందికి ప్రభుత్వం మందికి ఇందిరమ్మ బిల్లులు ప్రభుత్వం చెల్లించలేదని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య సమస్యలు తీవ్రంగా ఉందని డ్రైనేజీలు, మరుగుదొడ్లు లేవన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీమాస్ నాయకులు రాములు, తదితరులు పాల్గొన్నారు.

యూత్‌కాంగ్రెస్ గ్రామశాఖ ఎన్నిక

నాగారం, జనవరి 6, మనంన్యూస్ః మండలపరిధిలోని మామిడిపల్లి గ్రామంలో శనివారం యూత్‌కాంగ్రెస్ గ్రామశాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్‌కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా జటంగి మహేష్, ఉపాధ్యక్షులుగా పేరాల నవీన్, బయ్య ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శిగా జటంగి సతీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూత్‌కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిప్పలపల్లి ఉపేందర్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ఆకుల బుచ్చిబాబు, చిప్పలపల్లి అమర్, శోభన్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల అర్ధనగ్న ప్రదర్శన



రోడ్డుపై అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

భానుపురి, డిసెంబర్ 6, మనంన్యూస్ః ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శనివారం జిల్లాకేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు చింతలపాటి చిన్నరాములు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉంటూ నిరసనకు పూనుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగను రెండవ సారి అరెస్ట్ చేసి జైలుకు పంపడం చాలా బాధకరమన్నారు. ప్రజాసమస్యలపై నిరసన తెలిపే హక్కు రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపర్చాడన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతూ రాజ్యాంగ విలువలను సిఎం కెసిఆర్ భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు. కులాలను విడదీసి వారిలో వారికి తగవులు పెరిగేలా సిఎం కుట్రలు పనుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కా లంలోనే అసెంబ్లీలో ఎబిసిడి వర్గీకరణ బిల్లు ను పెట్టడం జరిగిందని గుర్తుచేశారు. కుల సంఘాల, ప్రజాసంఘాలపై నాయకులపై అరాచకపు పాలన కొనసాగిస్తే ఆయా వర్గాలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాతాకుల రాజయ్య, మారెపల్లి సావిత్రమ్మ, పిడమర్తి నాగేశ్వరి, సుజాత, శ్యామ్‌ప్రసాద్, కనకయ్య, కుమార్, రవి, చింత సతీష్, ఉస్సేన్, భార్గమ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

45వ ఇండియన్ లేబర్ సిఫారసులను అమలు చేయాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐటియు నాయకులు

హాలియా, జనవరి 6, మనంన్యూస్ః దేశవ్యాప్తంగా వివిధ స్కీములలో పని చేస్తున్న కార్మికులందరికి 45వ ఇండియన్ లేబర్ సిఫార్సులు అమలు చేయాలని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మినారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాలియాలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలైన ఎస్సీ. ఎస్టీ, బీసి, మైనారిటిలకు స్కీం వర్కర్ల ద్వారా అందే కొద్దిపాటి సేవలను కుడా మోడి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది. మత, శిశు మరణాలను తగ్గించడం, పౌష్టికాహార లోపాన్ని, స్కూల్స్ డ్రాపౌట్స్‌ను తగ్గించడం, ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచడంలో స్కీం వర్కర్లయిన అంగన్‌వాడి, ఆశ మధ్యాహ్న బోజన కార్మికుల కృషి ఎనలేనిదని అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో పాటు సుప్రిం కోర్టు కుడా తెలియ జేసింది. కాని ఈ స్కీములలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పట్టించుకోకుండా చాలీ, చాలని వేతనాలిచ్చి ఎట్టి చాకిరి చేపించుకుంటుందని తక్షణమే వీరికి 18వేల కనీస వేతనం అమలు చేయాలని, పిఎఫ్, ఇఎస్ఐ, ఇత ర చట్ట బద్ద సౌకర్యాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనవరి 17న జరిగే స్కీం వర్కర్ల దేశవ్యాపిత సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు సైదయ్య, నాయకులు వేములకొండ పుల్లయ్య, పంతు నాయక్, పాతియా బేగం తదితరులున్నారు.

రాజ్యాధికారం బీసీల జన్మహక్కు



సమావేశంలో మాట్లాడుతున్న సోమగాని శంకర్ గౌడ్

నల్లగొండ టౌన్, జనవరి 6 మనం న్యూస్: రాజ్యాధికారం బీసీల జన్మహక్కు అని బీసీ ఐక్య వేదిక జిల్లా నాయకులు సోమగాని శంకర్ గౌడ్ అన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు 85 శాతం ఉన్న రాజ్యాధికారం దక్కడం లేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు అవుతున్నా బీసీల లోని పేదరికం, నిరక్షరాస్యత దూరం కావడం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీలంతా ఏకమై రాజ్యాధికారం సాధించుకోవాలని పిలుపు నిచ్చారు. రానున్న 2019 సాధారణ ఎన్నికల్లో జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలుక బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. మన నాయకులను మనమే ఎన్నుకో వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో రిటైర్డ్ ఐఎఎస్ చొల్లేటి ప్రభాకర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ కాశీరాం, నాయకులు భిక్షపతి, రావకొండ గిరి, రామకృష్ణ, సిరసనవాడ నర్సింహ్మా, వెంకట్‌నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న పల్లపు బిక్షపతి

నల్లగొండ టౌన్, జనవరి 6 మనం న్యూస్: ఈనెల 21న పట్టణంలో నిర్వహించే వడ్డెర గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని తెలంగాణ వడ్డెర హక్కుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పల్లపు బిక్షపతి రావు పిలుపునిచ్చారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షల మంది వడ్డెర హక్కుల కులస్తులు ఉన్నారన్నారు. వారికి బడ్జెట్‌లో 600 కోట్ల రూపాయలను కేటాయించి ఎసిబి, కులవృత్తి పరికరాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్డెర మహాగర్జనకు రాష్ట్ర మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్, జగదీష్‌రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. అంతకు ముందు వడ్డెర బహిరంగ సభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రూపాని సైదులు, రూపాని భీముడు, ఆంజయ్య, లింగస్వామి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మండలపరిషత్ కార్యాలయం తనిఖీ

నూతనకల్, జనవరి 6, మనంన్యూస్ః మండలపరిషత్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీల విభాగం ఉమ్మడి నల్లగొండ సీఈవో ఎల్. విజయలక్ష్మి శనివారం ఆకస్మీకంగా తనిఖీచేశారు. వార్షిక తనిఖీ విభాగంలో గత రెండు సంవత్సరాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. ఆమె వెంట ఎంపిపి, ఎంపిడివో, ఏపివో, పిఆర్ ఏఈ, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూలే అంబేద్కర్ రథయాత్రకు స్వాగతం


పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

నల్లగొండ టౌన్, జవనరి 6 మనం న్యూస్: పూలే, అంబేద్కర్ జాతర రథయాత్రకు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సిరసనవాడ నర్సింహ్మా శనివారం పట్టణంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ఏప్రిల్ 29వ తేదిన పూలే, అంబేద్కర్ జాతర ముగిసిన సందర్భంగా హైద్రాబాద్‌లోని నిజాం కళాశాల మైదానంలో బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింహ్మా మాట్లాడుతూ యాత్ర హైద్రాబాద్, రంగారెడ్డి, నల్లగొండ, నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, కల్వకుర్తి, దేవరకొండ, మునుగోడు నియోజక వర్గాల్లో పూర్తయ్యిందన్నారు. అంతకు ముందు పట్టణంలోని అంబేద్కర్, పూలే, శ్రీకాంతాచారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి జెడ్పీటీసీ తండు సైదులు గౌడ్, పూలే, అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్, ప్రొఫెసర్ దనుంజయ్, శ్రీరాములు, జనార్దన్, ఉదయ్‌కృష్ణ పాల్గొన్నారు.

తెలంగాణ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా తలపాక మహేష్

అడ్డగూడూరు జనవరి 06, మనంన్యూస్ ః మండల కేంద్రంలో శనివారం రోజున జరిగిన తెలంగాణ స్టూడెంట్ యూనియన్ కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా టిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు నల్గొండ అంజి పాల్గొన్నారు. అనంతరం అంజి మాట్లాడుతూ తెలంగాణ స్టూడెంట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లాఅధ్యక్షునిగా తలపాక మహేష్‌ను నియమిస్తున్నట్లు శనివారం రోజున ఉత్తర్వులు జారీ చేశారు.అనంతరం నూతనంగా అధ్యక్షుడు తలపాక మహేష్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారందరికి మేందుగా దన్యావాదాలు తెలిపారు.తాను విధ్యార్థి నిరుద్యోగ సమస్యలపై నిరంతరము పోరాడుతానని తెలంగాణ స్టూడెంట్ యూనియన్ యాదాద్రి జిల్లా శాఖ అభివృద్ధికి కృసి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇటికాల అంబేద్కర్,రాష్ట్ర ప్రధానకార్యదర్శి లింగాల నరేందర్‌గౌడ్,ఉస్మానియా అధ్యక్షులు శ్రీకాంత్‌యాదవ్,పి లావణ్‌కుమార్,సతీష్,మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.


తలపాక మహేష్‌ను

రెండు వైన్‌షాపులు సీజ్


కోదాడక్రైమ్,జనవరి 06 మనంన్యూస్ ః కోదాడ ఎక్సైజ్ సీఐ ఆర్ సురేందర్ మరియు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం వైన్ షాపుల పై దాడులు నిర్వహించారు.మధ్యం యంఆర్‌పి కంటే ఎక్కువ రేట్లు అమ్ముతున్నందున హర్ష వైన్స్,ద్వారక వైన్స్,సీజ్ చేశామని ఆయన తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో ఏ వైన్స్ అయినా అధిక ధరలకు మధ్యం విక్రయిస్తే సమాచారం వెంటనే తెలపాలని సీఐ కోరారు.

ప్రజారోగ్య వైద్య ఉద్యోగ నూతన కార్యవర్గం ఎన్నిక

కోదాడ,జనవరి 06 మనంన్యూస్ ః కోదాడ యూనిట్ ప్రజారోగ్య వైద్య,ఉద్యోగుల సంఘం ఐయన్‌టియుసి-3194 నూతన కార్య వర్గంస్థానిక యంయస్ కళాశాలలోని మీటింగ్ హాల్‌లో శనివారం సమావేశమై నూతన కార్య వర్గాన్ని ఎన్నుకోవటం జరిగింది.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షురాలు శోభారాణి పాల్గొన్ని మాట్లాడుతూ ఉద్యోగుల కోసం ఇప్పటి వరకు ఏమి చేసినా ఐయన్ టియుసి యూనియన్ అని తెలిపారు.ఈ సందర్బంగా కోదాడ యూనిట్ శాసన అధ్యక్షులు భర్మావత్ లచ్చిరాం యూనియన్ బిల్డింగ్‌కి స్థలం ఇచ్చి నందుకు ఆయనను సన్మానించారు.నూతన కార్య వర్గం అధ్యక్షులు చెన్నా విజయలక్ష్మీ ప్రధాన కార్యదర్శి తూనుకునూరి కృష్ణమూర్తి,వర్కింగ్ ప్రెసిండెంట్ కెకరుణ, కోశాధికారి జ ప్రమీల,బి ఉమా మహేశ్వరి,శైలజ,లక్ష్మీనారాయణ,లింగయ్య, శాంతకుమారి,సరిత,జ్యోతి శ్రీ,లక్ష్మీ,ఉమా మహేశ్వరి,అన్నపూర్ణ,పద్మ,శైలజ,ప్రమీల,భవాని, మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న శోభారాణి

కిట్స్ కళాశాలలో కిల్‌వి స్టూడెంట్స్ అసోసియేషన్ వేడుకలు



సమావేశంలో మాట్లాడుతున్న నాగార్జునరావు

కోదాడ,జనవరి 06 మనంన్యూస్ ః స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఇసిఇ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్)విభాగం ఆధ్వర్యంలో శనివారం కిల్‌వి (కోదాడ ఇన్‌స్టూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్ లెరనర్స్-ఉమెన్ ఇన్ ఇంజనీరింగ్)వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర సీహెచ్ నాగార్జునరావు ప్రారంభించి విద్యార్థినులను ఉద్దేశించి మాటాడుతూ విద్యార్థినులు కేవలం విషయ పరిజానానికే పరిమితం కాకుండా విద్యార్థినులలో దాగియున్న సృజనాత్మకత శక్తిని వెలికి తీయడానికి ఇటువంటి స్టూడెంట్ అసోసియేషన్ వేడుకలు ఉపయోగపడతాయిని,వ్యక్తిగా సాధించ లేనిదే ఒక గ్రూప్ ఏర్పడి సుసాధ్యం చేయ్యవచ్చు అని,అలాగే తమ కళాశాలలో ఇటువంటి అసోసియేషన్ ద్వారా విద్యార్థులను ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. కిల్‌వి అసోసియేషన్ సందర్బంగా విద్యార్థులు నిర్వహించిన పేపర్ ప్రెజెంటేషన్,క్విజ్ తదితర అంశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ఇసిఇ విభాగ అధిపతి నరేష్‌రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు,పవన్‌కుమార్,స్రవంతి,జనార్ధన్,అధ్యాపకులు,సుధీర్‌కుమార్,సతీష్,రాజు,తేజ,రాము తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం


కమిషనర్ వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న దృశ్యం

నల్లగొండ టౌన్, జవనరి 6 మనం న్యూస్:మున్సిపాల్టీకి స్కాచ్ అడర్ ఆఫ్ మిరిటి 2017 అవార్డు రావడానికి కృషి చేసిన మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లును సీనియర్ జర్నలిస్టు ఎండి రఫీ, స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ల విజయ్‌కుమార్‌లు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ మున్సిపల్ కమీషనర్ చేసిన కృషి ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం మున్సిపాల్టీని ఓడిఎఫ్ టౌన్‌గా ఎంపిక చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టణ ప్రజల సహకారంతో రానున్న కాలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ రాములు, మున్సిపల ఎఈలు, సిబ్బంది ఆపల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం


రక్తదానం చేస్తున్న దృశ్యం

నల్లగొండ రూరల్, జవనరి 6 మనం న్యూస్:రక్తదానం మహాదానమని తిప్పర్తి జెడ్పీటీసీ తండు సైదులుగౌడ్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రా ప్రభుత్వ ఆసుపత్రిలో జనసేనా ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయలు ఖర్చు చేసిన తయారు కానిది రక్తం ఒక్కటే అన్నారు. యువకులు, విద్యార్థులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకేంద్ర ప్రభుత్వాస్పత్రి సూపరిండెంట్ నర్సింగ్‌రావు, డాక్టర్లు మందుగుల నర్సింహ్మా, రామగోని రావు, జనసేనా నాయకులు బత్తుల మల్లేష్, ఫణి, నర్సింహ్మా, విజయ్, కోటి, నాగరాజు, సన్ని, పరమేష్ పాల్గొన్నారు.

రాజ్‌కమల్ బార్ సీజ్



సీజ్ చేస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారి

భానుపురి, జనవరి 6, మనంన్యూస్ః సూర్యా పేట జిల్లాకేంద్రంలో ఉన్న రాజ్‌కమల్ బార్ అనుమ తులను రద్దుచేసినట్లు ఉ మ్మడి నల్లగొండ జిల్లా ఎక్సైజ్ డిప్యూటి కమీ షనర్ తెలిపారు. శుక్రవా రం రాత్రి బార్‌లో మద్యం నాణ్యతపై ఎస్టిఎఫ్ అధికారులు ఆకస్మీకంగా తనిఖీ చేసి సేకరించిన బాటిల్ మద్యం పరీక్షలో అధనంగా 16శాతం నీటి ఆనవాళ్ల గుర్తించారు. శనివారం బార్‌ను సీజ్‌చేశారు.

అక్రమ బెల్ట్‌షాపులను తొలగించాలి

నాగారం, జనవరి 6, మనంన్యూస్ః మండలకేంద్రంలో అక్రమంగా నడుపుతున్న బెల్ట్‌షాపులను వెంటనే తొలగించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆకుల బుచ్చిబాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేఖరుల సమావేశంలో బెల్ట్‌షాపులు రోడ్డుకు సమీపంలో ఏర్పాటుచేయడంతో ప్రయాణికులు, విద్యార్దులు ఇబ్బం దులు పడుతున్నారన్నారు. అక్రమంగా ఏర్పాటుచేసిన బెల్ట్‌షాపులపై పోలీసులు చర్యలు తీసుకోకుండా వారికి సహకరిస్తున్నారని ఆరోపిం చారు. ఇప్పటికైన పోలీసులు స్పందించి బెల్ట్‌షాపులను మూసివేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కుంభం కర్ణాకర్, నాయకులు బయ్యం వెంకన్న, దోమల వెంకన్న, లింగారెడ్డి, రాంమూర్తి, ఉపేందర్ అమర్, వెంకటరత్నం, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ 2018 అవగాహన సదస్సు

కోదాడ,జనవరి 06 మనంన్యూస్ ః మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ పురపాలక సిబ్బందితో స్వచ్చ సర్వేక్షణ్2018 సమావేశానికి అంశాలను మున్సిపల్ సిబ్బందికి అవగాహన సదస్సును శనివారం నిర్వహించటం జరిగింది.ఈ సమావేశంలోని ఎజెండా అంశాలు పట్టణంలో ఉన్న తమ పాలకసిబ్బంది తమ విధిని నిత్యం శుభ్రపర్చుట గురించి,వీదులలో ఉన్న ప్రతి ఇంటింట చెత్త సేకరణ,విధాలను మరింత శుభ్రతకు మెరుగు పరుచుట గురించి, డ్రైనేజిలో శుభ్రతను మరింత మెరుగు పరుచుట,సిబ్బందులందరూ నిత్యం తమ శరీర రక్షణకై యూనిఫాం,గ్లౌస్‌లు,కాండ్‌మాస్కులు,బూట్‌లు తప్పనిసరిగా వాడాలి.ఇంటింటా వేరు చేసిన చెత్తను తడి మరియు పొడి వేరు చేయు విధానంలో కలిగే ఫలితాలు తడి నుండి కంపోస్టు ఎరువు మరియు పొడి చెత్తను రీ సైక్లింగ్ విధానాలను వివరించాలి. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్స్‌పెక్టర్ బి శ్రీను,పి యాదగిరి,పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్దే ధ్యేయం

శామీర్‌పేట సర్పంచ్ బత్తుల కిషోర్‌యాదవ్



శామీర్‌పేటలో గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

శామీర్‌పేట, జనవరి 06, మనంన్యూస్ : గ్రామాభివృద్దే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నామని శామీర్‌పేట గ్రామ సర్పంచ్ బత్తుల కిషోర్‌యాదవ్ అన్నారు. శనివారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిషోర్‌యాదవ్ మాట్లాడుతూ... బస్టాప్ వద్దగల ప్రభుత్వ స్థలంలో రిజిస్ట్రేషీసు నూతన భవనాన్ని నిర్మించాలని, అంగన్‌వాడీ కేంద్రాలకు మిషన్ భగీరథ నల్లాలను అందించాలని తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, ఎంపిటిసి రేణుకామహేందర్ యాదవ్, కార్యదర్శి రవీందర్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

జిల్లా పౌరసరఫరాల అధికారి సత్యనారాయణ



శామీర్‌పేట, జనవరి 06, మనంన్యూస్ : ఎక్కడైనా గృహవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లను వాణిజ్య, వ్యాపార సముదాయాలలో వాడితే కఠిన క్రిమినల్ చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని జిల్లా పౌరసరఫరా అధికారి సత్యనారాయణ హెచ్చరించారు. శనివారం మండలంలోని తుర్కపల్లి, శామీర్‌పేట గ్రామాలో పలు స్వీట్ దుకాణాలు, హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్‌లలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గృహవసరాలకు ఉపయోగించే గ్యాస్‌ను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే తమకు సమాచారం అందించాలని తెలిపారు. అక్రమంగా గ్యాస్ రీఫిలింగ్ చేసిన చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని చెప్పారు. రేషన్ బియ్యం అమ్మినా, కొనుగోలు చేసినా ఫిర్యాదు చేయాలని తెలిపారు. రెండు గ్రామాలలో నిర్వహించిన దాడులలో అక్రమంగా వాడుతున్న 22 సిలిండర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కలెక్టర్ పౌరసరఫరాల వద్ద కేసు నమోదు చేశామని వివరించారు. ఎవరైనా అక్రమంగా గ్యాస్ వాడినా, రేషన్ బియ్యం విక్రయించినా 8008301518, 8008301522, 733077444 ఫోన్ నెంబర్లకు వాట్సాప్ మేసేజ్ చేసి సమాచారం ఇచ్చిన వెంటనే అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంఎల ఎఎస్ఓ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.





పెసపల్లో చాంపియన్‌షిప్‌కు తెలంగాణ క్రీడాకారులు

అభినందించిన శాట్స్ చైర్మన్

జనవరి 18న నేపాల్‌లో ప్రారంభం

హైదరాబాద్ క్రీడా ప్రతినిధి: ఫస్ట్ సౌత్ ఆసియన్ సీనియర్, జూనియర్ పెసపల్లో చాంపియన్‌షిప్-2018కు ఎంపికైన తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అభినందించారు. నేపాల్ పెసపల్లో ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ఫస్ట్ సౌత్ ఆసియన్ సీనియర్ అండ్ జూనియర్ పెసపల్లో చాంపియన్‌షిప్‌కు భారతదేశం నుండి 4 (సీనియర్ బాయ్స్, సీనియర్ గర్ల్స్, జూనియర్ బాయ్స్, అండర్-20) విభాగాలలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు ఎంపిక కావడం జరిగింది.

ఈ ఎంపికైన క్రీడాకారులు ఈ నెల (జనవరి) 18 నుండి 20 వరకు నేపాల్‌లోని ఖాట్మండు నగరంలో జరగబోయే ఫస్ట్ సౌత్ ఆసియన్ సీనియర్ అండ్ జూనియర్ పెసపల్లో చాంపియన్‌షిప్‌లో పాల్గొంటారు. ఈ చాంపియన్‌షిప్‌లో 05 దేశాల (చైనా, ఇండియా, పాకిస్తాన్, భూటాన్, నేపాల్) నుండి దాదాపు 750 క్రీడాకారులు మరియు 50 మంది ఆఫిషియల్ అధికారులు పాల్గొంటారు.

ఈ మెగా టోర్నీకు ఎంపికైన తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులను శనివారం వెంకటేశ్వర్ రెడ్డి శాట్స్ చైర్మన్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ, అంతర్జాతీయ చాంపియన్‌షిప్‌లలో పెసపల్లో క్రీడాకారులు పాల్గొని, ఉత్తమ ఫలితాలు సాధించి, భారతదేశానికి మరియు తెలంగాణ రాష్ట్రానికి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.

డీపీఎస్ నాచారంలో కబడ్డీ పోటీలు షురూ



హైదరాబాద్: నగరంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీఎస్) నాచారంలో శనివారం కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రో కబడ్డీ స్టార్ ఆటగాడు ప్రదీప్ నార్వల్, మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఈ పోటీలను ఆరంభించారు. తెలంగాణ శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, డీపీఎస్ చైర్మన్ కొమరయ్య, డైరెక్టర్ పల్లవి, తదితరులు కూడా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలల నుంచి దాదాపు 700 మంది విద్యార్థులు పాల్గొంటున్నట్టూ నిర్వాహకులు తెలిపారు.



ఘనంగా ముగిసిన గాడియం స్కూల్ వార్షిక క్రీడోత్సవాలు



హైదరాబాద్: గాడియం స్కూల్ 3వ వర్షిక క్రీడోత్సవాలను ఘనంగా ముగించింది. గాడియం స్కూల్ గచ్చిబౌలిలోని జీహెచ్ఎంసీ బాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో మూడవ వార్షికోత్సవాలు (స్పోర్ట్స్) వేడుకలను అద్భుతంగా, ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించింది. సుమారు 4000 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమీషనర్ జనార్ధెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్కూల్ చైర్మన్ నిత్యానంద్ రెడ్డి, కోశాధికారి సుధాకర్ రెడ్డి, స్కూల్ డైరెక్టర్ కీర్తి రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ హేమ సూరపనేని, తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని అతిథులకు ఆహ్వానం పలికారు. అనంతరం జరిగిన క్రీడాల్లో విద్యార్థులు అట్టహాసంగా పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఎంఏ, ఎంఎల్ఎం కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్: కొన్ని సంవత్సరాల వృ త్తి నైపుణ్యాల అనుభవాన్ని కలిగిన పట్ట భద్రులను అజీం ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం తన రెండుసంవత్సరాల పూర్తీ కాల వ్యవధి కలిగిన (ఎంఏ. విద్య, ఎంఏ. సామాజిక అభివృద్ధి, ఎంఏ పౌర విధానాలు (ప్రభుత్వ పాలన) మరియు ఒక సంవత్సరం పూర్తీ కాల వ్యవధి కలిగిన (ఎల్ఎల్ఎం, సామాజిక అభివృద్ధి మరియు న్యాయశాస్త్రం) కోర్సు లకై దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. విశ్వవిద్యాలయం యొక్క విలక్షణమైన మరియు ప్రత్యేకమైన అభ్యసనానుభావాల ద్వారా మీరు ఎంచుకొన్న కోర్స్ పాఠ్యప్రణాళిక సమగ్ర అవగాననాను ఏర్పరుస్తుంది. పలు మా ర్లు నిర్వహించే పర్యటనలు, క్షేత్ర స్థాయిలో పరిశోధనలు, శిక్షణా అవకాశాలను కల్పించడం, స్వతంత్రంగా ప్రాజెక్టు పనులను ప్రోత్సహించడం లాంటి ప్రయోగాలతో సమ్మిళితం చేసిన అభ్యసనానుభావాలను ప్రతివారం అందిస్తారు. అవసరమైన వారికి పూర్తిగా లేదా పాక్షికంగా ఉపకార వేతనాలను అందించి ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తుంది.

ఆత్మ డైరెక్టర్ల నియోజకవర్గ స్థాయి సమావేశం

ములకలపల్లి, జనవరి 6 మనం న్యూస్ : మండల కేంద్రమైన ములకలపల్లిలోని స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆత్మ కమిటీ నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా ఏడీఏ అఫ్జల్ బేగం హాజరై మాట్లాడారు. ఆత్మ పథకం ద్వారా 2017, 2018 సంవత్సరాలకు గాను వ్యవసాయ సాంకేతికతను పెంచడానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చేపట్టాల్సిన వ్యవసాయ ప్రదర్శనా క్షేత్రాల ఏర్పాటు, రైతు శిక్షణా శిబిరాలు, రైతు విజ్ఞానయాత్రల నిర్వహణ వంటి విషయాలపై చర్చించారు.అదేవిధంగా ఆత్మ పథకం ద్వారా రానున్న నిధులను ఏ విధంగా ఖర్చుచేయాల్సిన విషయంపై


సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ అఫ్జల్ బేగం

డైరెక్టర్లతో చర్చించారు. అదేవిధంగా రైతులను తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే విధంగా వ్యవసాయ సాగు పద్ధతుల వైపు మక్కువ కలిగే విధంగా వ్యవసాయశాఖ అధికారులు, ఆత్మ కమిటీ సభ్యులు కృషిచేయాలని ఆమె తెలిపారు. ప్రస్తుత తరుణంలో పామాయిల్ సాగు లాభదాయకండా ఉందని, ఈ పంట సాగుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తున్న నేపధ్యంలో రైతులు పామాయిల్ సాగు చేపట్టే విధంగా వారిని చైతన్యపర్చాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ తాండ్ర బుచ్చిబాబు, ములకలపల్లి ఏవో కరుణామయితో పాటు ఇతర మండలాల ఏవోలు, ఏఈవోలు పాల్గొన్నారు.

మనం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్

.తల్లాడ, జనవరి 06, మనం న్యూస్:మండల కేం ద్రమైన తల్లాడలో శనివారం మనం దినపత్రిక 2018 క్యాలెం డర్‌ను తెలంగాణ రాష్ట్ర ఎస్.సి కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి ఆవిష్కరిం చారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూప్రారంభిం చిన దగ్గరనుం డి మనం దినపత్రిక వాస్తవాలను వెలుగులోకి తీసుకొస్తున్నారని, ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్తున్నారని,వాస్తవాలను ప్రచురిస్తున్న దినపత్రికగా ప్రజల మన్నలను పొం దుతుం దని అన్నారు. భవిష్యత్తులో కూడా మనం దినపత్రిక ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉం టూ పనిచేస్తుం దని అన్నారు.రాబోయే రోజులలో కూడా మనం దినపత్రిక ప్రజలకు దగ్గర కావాలని అన్నారు. ఈ క్యాలెం డర్‌ను ఆవిష్కరిఇన వారిలో తల్లాడ రిపోర్టర్ ఆర్.సి ఇన్‌చార్జ్ తాళ్ళూరి దర్గయ్య, టి.ఆర్.ఎస్. నాయకులు రెడ్డెంవీరమోహన్ రెడ్డి, సరికొండ వీరంరాజు, కోడూరు వీరకృష్ణ, మిట్టపల్లి సర్పం చ్ పోట్రు శరత్‌బాబు, శీలం కోటారెడ్డి, పగిడిపల్లి లాజరు, కోడూరు రాము, మారెళ్ళ మల్లిఖార్జునరావు,తదితరులు పాల్గొన్నారు.


మనం దినపత్రిక క్యాలెడర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్.సి కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి

సిపియం మండల కార్యదర్శి గుడవర్తి నాగేశ్వరరావు

నేలకొండపల్లి జనవరి 6,మనం న్యూస్: పేదల పక్షపాతిగా పేరెన్నికగన్న అమరజీవులు నూతక్కి గంగాధర్‌రావు, కొలికపొంగు మైసయ్యల ఆశయ సాధనకు ఉద్యమించాలని సిపియం మండల కార్యదర్శి గుడవర్తి నాగేశ్వరావు, వైస్ ఎంపిపి రచ్చా నర్సింహారావు పిలుపునిచ్చారు. శనివారం వారిరువురి 26 వర్ధంతి వేడుకలను నేలకొండపల్లి పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత వారి స్మారక స్తూపాల వద్ద చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ గంగాధర్‌రావు, మైసయ్యలు పార్టీ పట్ల అత్యంత విశ్వాసం అంకిత భావంతో ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించారని కొనియాడారు. నేడు రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి ఇచ్చిన హామీలను మరచి నిరంకుశ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సారధ్యంలో రాష్ట్ర సమగ్రామభివృద్ధి, సామాజిక తెలంగాణే లక్ష్యంగా అనేక పోరాటాలు, ఉద్యమాలు సాగిస్తున్నారన్నారు. ప్రస్తుత కేసిఆర్ పాలనకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయంగా రాష్ట్రంలో టి మాస్ ద్వారా అనేక సామాజిక ప్రజా సంఘాలు, పార్టీలు, స్వచ్ఛంద సంస్థలను ఐక్యం చేసి పోరాటాలను ఉద్యతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ పోరాటాలలో గ్రామీణ ప్రాంతాలలోని యువత, మహిళలను బాగా స్వాములను చేయడంలో పార్టీ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలన్నారు. అట్టడుగున వున్న పేదలకు అన్ని సౌకర్యాలు కల్పించేలా ఉద్య మించడమే గంగాధర్‌రావు, మైసయ్యలకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ కుమారుడు భార్గవ్, పార్టీ నాయకులు ఏటుకూరి రామారావు, కొల్లి రాధాక్రిష్ణమూర్తి, రావెళ్ళ సుదర్శన్‌రావు, సిరికొండ ఉమామహేశ్వరీ, భూక్యాక్రిష్ణ, కేవిరెడ్డి, కేవిచారీ, చిన్నచారీ, పగిడికత్తుల నాగేశ్వరరావు, గంజికుంట్ల వెంక టయ్య, మందడపు మురళీక్రిష్ణ తన్నీరు రామా రావు, వల్లంచెట్ల భాస్కర్‌రావు, మున్నంగి లక్ష్మీ, శ్రీదేవి, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

రెబ్బవరం ఎస్‌సి కాలనీ పాఠశాల నిర్మించాలని టీమాస్ డిమాండ్

- **వారాబంది ఈ నెల 15 తేది వరకు పొడిగించాలి**

వైరా జనవరి 06 మనం రూరల్ న్యూస్ : రెబ్బవరం ఎస్‌సి కాలనీ పాఠశాల ఈ విద్యా సంవత్సరం శిధిలావస్థలో ఉందని విద్యాశాఖాధికారులు పాఠశాలను పూర్తిగా పడవేశారని . విద్యార్థులు ఎండకు పరదాలు కట్టి ,ఆ పరదాల క్రిందనే విద్యా నేర్చుకుంటున్నారని టిమాస్ జిల్లా నాయకులు బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.టీమాస్ ఫోరం ఆధ్యయన యాత్ర సర్వేలో భాగంగా మండల పరిధిలోని రెబ్బవరం ,కొండకుడిమ గ్రామాలలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక


రెబ్బవరం ఆధ్యయన యాత్రలో బొంతు రాంబాబు, బోడేపూడి

లేకపోవటంతో గత సంత్సరం ఖరీఫ్ సీజన్‌కు వరి పంట సాగు చేయలేకపోవటంతో రైతులు నష్ట పోయారని, ఈ రబీకి నీరు విడదల ఈ నెల 15 తేది వరకు పొడించాలని చివర పోలాలు పంట సాగు పూర్తి కాలేదని ఈ నెల 15 తేది లోగా రైతులు పూర్తిగా వరిసాగు పూర్తవుతుందని ఈ 15 తుది నుండి వారబంది అధికారులు నిర్వహిచాలని అయన అన్నారు. గత రెండు రోజుల క్రింత ఐబి అధికారులకు ఈ నెల 15 తేది తరువాత వారబంది అమలు చేయాలని వినతి పత్రం అందజేయంటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టీ మాస్ మండల నాయకులు తోట నాగేశ్వరావు,, బోడేపూడి వీరభద్రం,సుంకర సుధాకర్, నల్లమోతు వెంకటనారాయణ, సుంకర ఉదయ్ భాస్కర్, బాజోజ రమణ, విసి సత్యనారాయణ, తూము సుధాకర్ కొప్పు ల వెంకటేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు అమరనేని వెంకటేశ్వరరావు, మడిపల్లి రాంబాబు,చిత్తారు నాగరాజు, షేక్ మజీద్, షేక్ సెహనాబీ, యాకొబు, దోంతిబోయిన వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ విగ్రహాన్ని తొలగించడం అమానుష చర్య

దుమ్ముగూడెం, జనవరి 6, మనం న్యూస్: డివైఎఫ్ఐ కార్యకర్తల మండల కమిటి సమావేశం శనివారం లక్ష్మీనగరంలో జరిగింది.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు గుడ్ల సాయిరెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసు లోనేప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్ దేశానికి ఆదర్శప్రాయుడని అలాంటి వ్యక్తి విగ్రహన్ని తొలగించడం సరికాదన్నారు. నేటి యువత భగత్‌సింగ్ ఆశయాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పేరుతో దేశం గర్వించ దగ్గ మహనీయ లవిగ్రహాలను తొలగించడం సరికాదన్నారు. తొలగించిన భగత్‌సింగ్ విగ్రహాన్ని తిరిగి అక్కడే ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల డివైఎఫ్ఐ సభ్యులు బేరి ఉపేందర్ రెడ్డి, గుడ్ల అభినయ సాయిరెడ్డి, అంగడి జానకిరాం, రేపాక భరత్, పృధ్వీరాజ్, కరుణాకర్ రెడ్డి, సందీప్, జగపతి, సాయికిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ పేలి యువకునికి తీవ్రగాయాలు


గాయాలపాలైన యువకుడు రవి

ములకలపల్లి, జనవరి 6 మనం న్యూస్ : సెల్‌ఫోన్ పేలి యువకునికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని పూసుగూడెం పంచాయితీ సంజీవఎల్లి గ్రామంలో శనివారం ఆలస్యంగా వెలుగు చూసింది. దీనికి సంబం ధించి బాధితుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని సంజీవపల్లి గ్రామానికి చెందిన ఊకే రవి రోజువారీ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో జనవరి 4న గురువారం రాత్రి పాల్వంచలోని దుర్గా మెగా సెల్ షోరూంలో సెల్‌ఫోన్‌ను రూ.3499లకు కొనుగోలు చేశాడు. ఫోన్‌ను తీసుకుని ఇంటికి వెళ్లి నిద్రిస్తూ పాటలు వింటున్న సమయంలో ఒక్కసారిగా పెద్దశబ్దంతో సెల్‌ఫోన్ పేలింది. ఈ ఘటనలో రవి ముఖానికి, మెడకు తీవ్రగాయాలయ్యాయి. ఈ శబ్దానికి చుట్టుపక్కల వారు రవి ఇంట్లోకి వెళ్లి బాధితుడిని ఆసుపత్రికి తీసుకువెళ్లారు. చికిత్స పొందిన అనంతరం రవి శనివారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఇదిలా ఉండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చైనా కంపెనీ సెల్‌ఫోన్లను విక్రయించకూడదని చెబుతున్నప్పటికీ దుకాణదారులు కమీషన్లకు కక్కుర్తిపడి నాసిరకమైన ఫోన్లను అమ్ముతున్నారని, దీనివల్ల ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సదరు దుకాణదారునిపై చర్యలు తీసుకుని బాధితునికి నష్టపరిహారం ఇప్పించాలని స్థానికులు కోరుతున్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆళ్ళపల్లి,డిసెంబర్06,మనం: పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను మండల విద్యాధికారి అజ్మీరా జగన్ మర్కోడు జెడ్‌పీఎస్‌ఎస్ నందు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఉపాధ్యాయులు సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ..విద్యార్థులకు గుణాత్మకమైన విద్యనందించాలన్నారు. అనంతరం మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ..ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారినికి భవిష్యత్ పోరాటాలకు సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సాయిరాం, జోగరావు, చంద్రు,బాబాఉరావు, వీరన్న, హాతిరాం,తతదితరులు పాల్గొన్నారు.



చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

జాజిరెడ్డిగూడెం, జనవరి 6, మనంన్యూస్ః టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని టిఆర్ఎస్ నాయకుడు గీస వీరయ్య తండ్రి వెంకయ్య దశదినకర్మలో శనివారం ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అలాగే చింతల ఇస్తారి ఇటీవల మరణించగా పార్టీ నుంచి మంజూరైన రూ. 2లక్షల చెక్కును భార్య మంజులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ సభ్యులు మరణిస్తే వారి కుటుంబాలను పార్టీపరంగా ఆదుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దావుల మనీషా, జిల్లా నాయకులు దావుల వీరప్రసాద్, మండల అధ్యక్షులు కుంట్ల సురేందర్ రెడ్డి, పి. ఎర్రనర్సయ్య, మొరిశెట్టి ఉపేందర్, మామిడి సత్యనారాయణ, హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, దండ వీరారెడ్డి, సర్పంచ్ జీడి వీరస్వామి, జలేందర్, గీస వీరయ్య, భద్రయ్య, కొప్పుల సోమిరెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

27,28న ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

హాలియా, జనవరి 6, మనంన్యూస్ ః ఈ నెల 27,28వ తేదిలలో దేవర కోండలో నిర్వహించే భారత విద్యార్థి ఫెడరేషన్ 42వ జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాద్యాక్షుడు ఆకారపు నరేష్ తెలిపారు. ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యరక్తల సమావేశంలో ఆయన మాట్లాడు తూ ఈ మహాసభలలో పేద, మద్య తరగతి విద్యార్థులు ఎదుర్కోంటున్న సమస్యలపై చర్చించి, భవిష్యత్ ఉద్యమాలు నిర్ణయించడానికి, తెలంగా ణలో విద్య, సమగ్రాబివృద్ధికి కార్యచరణ రుపోందిస్థారని పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో శేషు, ఖసీమ్,రవి, నరేష్,నాగరాజు పాల్గొన్నారు.

మాదిగ మహిళ ప్రధాని అయిన రోజు

ప్రజల అసమానతలు తొలిగిపోతాయి

... ప్రొఫెసర్ కంచె అయిలయ్య

నాగార్జునసాగర్ (హిల్‌కాలని), జవనరి 6 మనం న్యూస్ : నిచ్చన మెట్ల కుల వ్యవస్థతో నిర్మితమైన ఈ దేశంలో మాదిగ మహిళ దేశ ప్రధాని అయిన రోజు కుల ఆసమానతలు తొలిగిపోయి సకల సమస్యలు పరిష్కారమవుతాయని ప్రొఫెసర్ కంచె అయిలయ్య స్పష్టం చేశారు. ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లో జరుగుతున్న రెండు తెలుగు రాష్ట్రాల మాదిగల రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కంపోడెంట్ కులాలను పకడ్బందీగా అమలు చేయాలని, స్త్రీ గర్భిణిగా ఉన్నప్పటి నుండి పుట్టిన బిడ్డ 12వ తరగతి చదివే వరకు ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల సాధన కొరకు అన్ని సంఘాలతో కలిసి ఉద్యమానికి సిద్దమవుతామని పెర్కొన్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు ఎక్కడ చదువుతారో అక్కడ సామాన్య మాదిగ పిల్లలు విద్యను అభ్యసించినప్పుడే సమాజంలో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి రిజర్వేషన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ వర్కింగ్ ప్రెస్‌డెంట్ వంగపల్లి మాట్లాడుతూ సమాజంలో మొదటి సైటిస్టులు మాదిగలే, స్వచ్ఛభారత్‌కు పునాది వేసింది కూడ మాదిగలేనని పేర్కొన్నారు. శిక్షణ తరగతుల ద్వారా ఓటు చైతన్యం నేర్పి మాదిగల ఓట్లు అమ్ముడు కాకుండా చూస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపన ప్రధాన కార్యదర్శి కృపాకర్ మాదిగ, జాతీయ ప్రధాన కార్యదర్శి మేడి పాపయ్య మాదిగ, వర్కింగ్ ప్రెస్‌డెంట్ వంగపల్లి శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఇన్‌చార్జీ లింగాల పెద్దన్న, మొండి కత్తి లింగయ్య, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు అల్లారం రత్నయ్య మాదిగ, కొండ శంకర్ మాదిగ, బొడ్డు రామన్న, చింతబాబు, గణేష్, కత్తుల తులసిదాస్, ఆంధ్రప్రదేశ్ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు జెన్ని రామణయ్య మాదిగ, డాక్టర్ వెలిశ కుమార్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న దృశ్యం

స్వచ్ఛ సర్వేక్షన్ యాప్‌పై అవగాహన ర్యాలీ

- మున్సిపల్ ఛైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాశ్



తడి, పొడి బుట్టలను పంపిణి చేస్తున్న ఛైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాశ్

భానుపురి, జనవరి 6, మనంన్యూస్ : స్వచ్ఛసర్వేక్షన్-2018పై పొదుపు సంఘాల మహిళలకు శనివారం అవ గాహన ర్యాలీని మున్సిపల్ ఛైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాశ్ స్థానిక 13వ వార్డులో ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు బాధ్యతతోనే స్వచ్ఛసర్వేక్షన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని తమ వార్డులో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు తమ వంతు బాధ్యతగా ఉండాలన్నారు. అదే విధంగా అధికారులు వార్డు ప్రజలను చైతన్యపర్చి యాప్ యొక్క వివరాలను తెలియజేయాలని కోరారు. తడి, పొడి చెత్తలను వేరుచేసి మున్సిపల్ ట్రాక్టర్‌కు అందించాలని సూచించారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ దోమల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ వాడడాన్ని నిషేదించి భవిష్యత్ తరాలను రక్షించుకుందామని సూచించారు. ప్రతి ఇంట్లో ఆరు మొక్కలను పెంచి స్వచ్ఛమైన గాలి, వాతావరణాన్ని ఏర్పాటుచేసుకోవాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జనను నిషేదించి ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలన్నారు. స్వచ్ఛత యాప్ డౌన్‌లోడ్ చేసి భారతదేశం సూర్యాపేటను గౌరవించేలా చేసి జాతీయ అవార్డును మరొసారి దక్కించుకునేందుకు సహకరించాలని కోరారు. అనంతరం తడి, పొడి బుట్టలను పంపిణిచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు జిత్తు నాయక్, కమిషనర్ ఎన్. శంకర్, సంఘాల మహిళలు పొదుల సంఘాల మహిళలు, వార్డు ప్రజలు తదితరులు

గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే వేముల విరేశం



సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల విరేశం

రామన్నపేట, జవనరి 6 మనం న్యూస్ : గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ద్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల విరేశం అన్నారు. శనివారం మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామంలో వివిద అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి పనులు సీఎం కేసీఆర్ చేస్తున్నారన్నారు. గ్రామాల అభివృద్ధి, కులవృత్తులను ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ఇంద్రపాలనగర్ గ్రామంలో పాత బీసీ కాలనీలో 2 లక్షల రూపాయల వ్యయంతో సీసీరోడ్లు, బీసీ కాలనీలో 3 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్ల పనులను శంకుస్థాపన చేశారు. గ్రామంలో టీర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఆనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కక్కిరేణి ఎల్లమ్మ, రాజిరెడ్డి, గ్రామ సర్పంచ్ పూస బాలనర్సింహ్మా, పూస బలకిషన్, మల్లం మల్లయ్య, చిన్నపాక రమేశ్, ఎండి ఆక్రమ్, జెట్టి శివప్రసాద్, పున్న వెంకటేశం, వివిద గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు, ప్రజలు పాల్గొన్నారు.